ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

28.5.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 337 | పేజీలు : 14 Pages : 14 | వెల రూ. 2.00 | Published from : Karimnagar Circulated to : Telangana






04

## ఉగ్రవాద ముల్లునే ఏరేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో మోడీ

భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.



# పేద రైతులకు చుట్టం భూభారతి

## ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

'ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయి. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది. కలెక్టర్లు ప్రోయాక్టివ్ గా ఉండాలి. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తం కావాలి. స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టండి. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి' అనిముఖ్యమంత్రి రేవంత్ సూచించారు.

- జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మే 27:** భూభారతి పేద రైతులకు చుట్టమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళు ,, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సీఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక

మిగతా 2 లో

## నకల్ కర్నేకే లియే అకల్ చాహియే



- పాక్ అసత్య ప్రచారాలపై ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు
- కువైట్ పర్యటనలో దులిపేసిన అసద్



## తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?



జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు..

02

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

- 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, మే 27:** రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు

మిగతా 2 లో



## భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ

# జూన్ 2న కవిత కొత్త పార్టీ

- షర్మిల లాగేపాదయాత్రకు సన్నాహాలు
- కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
- బీజేపీ ఎంపీ రఘునంద్ రావు సంచలన వ్యాఖ్యలు

03





## రెండో విడత పద్మ పురస్కారాలు

- శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

02



వరుస ఎన్‌కౌంటర్లు, భద్రతా దళాల ముప్పేట దాడితో సతమతమవుతోన్న మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 10 మందిపై గతంలో రూ.38 లక్షల రివార్డు ఉంది. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు మావోయిస్టులు లొంగిపోయారు.

02


## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ఛత్తీస్‌గఢ్‌లో 18మంది లొంగుబాటు

# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





## ఛత్తీస్‌గఢ్‌లో 18మంది లొంగుబాటు

**రాయపూర్, మే 27:** దేశవ్యాప్తంగా మావోల ఏరివేతకు కేంద్రం పూనుకుంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో తిష్ఠ వేసిన మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇక ఇటీవల కాలంలో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద ఎత్తున మావోయిస్టులు హతమయ్యారు. కర్రెగుట్టలో పదుల కొద్ది మావోలు చనిపోయారు. ఇటీవల అగ్ర నేత నంబాల కేశవరావు కూడా హతమయ్యాడు. ఇలాంటి తరుణంలో ఛత్తీస్‌గఢ్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 10 మందిపై గతంలో రూ.38 లక్షల రివార్డు ఉంది. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు మావోయిస్టులు లొంగిపోయారు. గత సోమవారం నారాయణపూర్‌లో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు తలలపై కలిపి రూ.4.5 లక్షల రివార్డు ఉంది. వీరిలో ఐదుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరి తలపై ఒక్కొక్కరికి రూ. లక్ష రివార్డు ఉంది. ఒకప్పుడు వివిధ ప్రాంతీయ కమిటీ-ల్లో చురుకుగా పనిచేసిన ఈ మహిళలు.. సంవత్సరాల తరబడి కష్టాలు మరియు మావోయిస్టు భావజాలంపై పెరుగుతున్న భ్రమలు కారణంగా హింసాత్మక జీవితాన్ని విడిచిపెట్టాలనే కోరికను వ్యక్తం చేశారు. అధికారులు వారి నిర్ణయాన్ని స్వాగతించారు.

## రెండో విడత పద్మ పురస్కారాలు

**న్యూఢిల్లీ, మే 27:** ఢిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేయగా.. తాజాగా మరికొందరికి అవార్డులను అందజేశారు.

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

**హైదరాబాద్, మే 27:** కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్‌కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈటెల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్‌రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ-టె-ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ-సులు అందజేసింది.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి

మంజూరు పత్రాలను అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యూనిట్లకు మొదటి దశలో ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు - తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు- ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యువత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.

## భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ

**29వ తేదీన సబ్ కమిటీ సమావేశం**

**హైదరాబాద్, మే 27 :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ- అధికారులు మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ- సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ- అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ భేటీలో వివరించాలని అధికారుల కమిటీ-కి డిప్యూటీ- సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# పేద రైతులకు చుట్టం భూభారతి

మొదటి పేజీ తరువాయి

కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు. ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నా నన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు



వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృథా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారీగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# నకల్ కర్నేకే లియే అకల్ చాహియే

**పాక్ అసత్య ప్రచారాలపై ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, మే 27:** పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అందజేసిన చిత్రపటం బహుమతిపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కువైట్‌లో భారతీయ ప్రవాసులతో జరిగిన ఇంటరాక్షన్ కార్యక్రమంలో మాట్లాడిన ఓవైసీ, పాకిస్తాన్ చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ఉద్దేశిస్తూ, నకల్ కర్నేకే లియే అకల్ చాహియే' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 2019లో చైనా సైన్యం నిర్వహించిన డ్రిల్‌కు చెందిన ఫోటోను ఇప్పుడు పాక్ సైన్యం 'ఆపరేషన్ బన్యాన్' విజయంగా చిత్రీకరించి ప్రధానికి బహుమతిగా ఇస్తున్నారంటే ఎంత దిగజారిపోయారో అర్థం అవుతుందని ఆయన మండిపడ్డారు. పాకిస్తాన్ చేస్తున్న అసత్య ప్రచారాలపై ప్రజలు నమ్మకం పెట్టకూడదని, అధికారిక భారత ప్రభుత్వ ప్రకటనలకే మద్దతు ఇవ్వాలంటూ ప్రవాస భారతీయులకు ఓవైసీ సూచించారు. భారత్ అంతర్జాతీయంగా శక్తిమంతమైన దేశంగా ఎదుగుతున్న వేళ, ఇలాంటి అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న ప్రయత్నాలు ఎంత సిగ్గుచేటో అని విమర్శించారు. పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు.





## తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

**న్యూఢిల్లీ, మే 27:** దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ సుమలత తెలంగాణ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు, పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది.

# ఏసీబీ పేరుతో బెదిరింపులు

**కఠిన చర్యలు తీసుకుంటామన్న డైరెక్టర్**

**హైదరాబాద్, మే 27:** అవినీతి నిరోధకశాఖ అధికారులమని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ మోసగాళ్లు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిసిందని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి మోసాలు తమ దృష్టికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఏసీబీ అధికారులు ఎవరూ కేసుల విషయంలో కానీ, ఇతర కారణాలతోనూ డబ్బులు డిమాండ్ చేయరని పేర్కొన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓ నకిలీ ఏసీబీ అధికారిపై కేసు నమోదైందని వెల్లడించారు. ఏసీబీ అధికారులుగా చెప్పుకొంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అప్రమత్తమై ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064కు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



**హైదరాబాద్, మే 27:** నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపురం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ-ు-నతో పాటు- పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్లపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ- సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్ల- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉపశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ-, హనుమకొండ తోపాటు- వరంగల్ రూరల్ చుట్టు- పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గుడియత్నూర్ బజార్, సిరికొండ మండలాల్లో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేముల వాడలో దాదాపు రెండు గంటలపాటు- వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటమునిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొడిమ్యాల, కొండగట్టు- పరిసర ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం అతలాకుతలం చేసింది. సుమారు రెండు గంటల పాటు- దంచికొట్టింది. దీంతో కొండగట్టు-లో భక్తులు ఇబ్బంది పడ్డారు. కొడిమ్యాల మండల కేంద్రం నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో దమ్మాయిపేట స్టేజి వద్దగల పోతారం వాగు పొంగిపొర్లింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సూరంపేట - గంగారం తండాల మధ్య ఉండే పోతు చెరువు నుండి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కట్ట మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల ఆందోళన వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
28 మే 2025


# జూన్ 2న కవిత కొత్త పార్టీ

- షర్మిల లాగేపాదయాత్రకు సన్నాహాలు
- కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
- బీజేపీ ఎంపీ రఘునంద్ రావు సంచలన వ్యాఖ్యలు



మెదక్, మే 27 : తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు– కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు– హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.



# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

## సీఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్

## బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

**హైదరాబాద్, మే 27:** మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందన్నారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. మోడీ 11 ఏళ్ల పాలనపై మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని ఆరోపించారు. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీనీ కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు.

# సెప్టెంబర్ 15 వరకు ఐటీఆర్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 27:** ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐటీ– విభాగం కీలక ప్రకటన జారీ చేసింది. నిజానికి 2024–25 ఆదాయపు పన్ను దాఖలు చేసే తుది గడువు ఈ ఏడాది జులై 31తో ముగియనుంది. ఆ గడువును ఐటీ విభాగం తాజాగా సెప్టెంబర్ 15 వరకు పెంచింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం అయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు– ఐటీ– విభాగం తెలిపింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీ–ఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నట్టు– ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది.






# సింగరేణి జాగృతి ఆవిర్భావం

## కోఆర్డినేటర్లను నియమించిన కవిత

**హైదరాబాద్, మే 27:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ–బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు– పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# 20 కోట్ల అప్పు తీర్చలేక అవస్థలు

## వ్యక్తి సహా ఏడుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్య



**న్యూఢిల్లీ, మే 27:** హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం కలకలం రేపింది. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు ఆయన భార్య, తల్లిదండ్రులు, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు– గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు– తేల్చారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బద్దిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు. కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు– తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు–, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది. డెహ్రాడూల్‌లో ఉంటున్న మిట్టల్ ఫ్యామిలీ.. సోమవారం భగేశ్వర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# శిల్పారామంలో ఆఫ్రికన్ల సందడి

## ఆకట్టుకున్న తెలంగాణ కళా రూపాలు



**హైదరాబాద్, మే 27:** ఆఫ్రికన్ ప్రతినిధులను సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటనలో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ప్రాంతాల్లోని 15 దేశాలకు చెందిన 30 మంది ఆఫ్రికన్ ప్రతినిధులు హైదరాబాద్ పర్యటనలో భాగంగా మంగళవారం శిల్పారామంను సందర్శించారు. ఒగ్గుడోలు బృందంతో అధికారులు ఆఫ్రికన్ ప్రతినిధులు కు స్వాగతం పలికారు. అనంతరం శిల్పారామం లో తెలంగాణ కళా రూపాలను ఆఫ్రికన్ ప్రతినిధులకు ప్రదర్శించారు. కూచిపూడి, ఒగ్గుడోలు, పేరిణి నృత్యాల ను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనలకు మైమరిచిపోయిన డెలిగేట్ లు కళాకారులతో కలిసి నృత్యం చేసారు.

# 2న రాజీవ్ యువ వికాస్ మంజూరు పత్రాలు

- నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం
- మంత్రి సీతక్క




**హైదరాబాద్, మే 27:** తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసింది. నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం అన్నారు. అధికారిగా ఉన్నప్పుడు వాళ్లు అన్ని తెలుసుకోవాలని సూచించారు. ఏ కులం, ఏ రిజర్వేషన్ వస్తదో తెలియకపోవడం వారి తప్పు.. రాజ్యంగాన్ని చదవాలని తెలిపింది. ఏ కులం వారికి ఏయే రిజర్వేషన్లు, ఏం హక్కులు ఉన్నాయే తెలుసుకోని వాటిని అమలు చేయాలని చెప్పుకొచ్చింది. ఇలాంటి సమస్య ఎక్కడెక్కడా ఉందో నా దృష్టికి తీసుకురండీ.. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెరట్ ద్వారా సర్టిఫికెట్ల సమస్య పరిష్కరించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లకు లెటర్లు పంపిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. అయితే, నాయక్ పోడ్ వారికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యంగా పేదల పక్షాన ఈ ప్రభుత్వం నిలపడుతుంది.. పోడు భూముల సమస్యను ప్రభుత్వంతో మాట్లాడి.. నెరవేరే విధంగా చూస్తాను అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రత్యేకంగా కొన్ని ఇళ్లు నాయక్ పోడ్లకు అందించేలా మంత్రితో మాట్లాడతాను అని పేర్కొన్నారు. అలాగే, జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రం వచ్చే విధంగా చూస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఇక, ఆదివాసీల త్యాగాలు ఎక్కువ.. ఫలాలు తక్కువ అని మంత్రి సీతక్క తెలిపింది. గిరిజన ప్రాంతాలలో నీరు ఉన్నా.. కానీ, ఆదివాసీలకు ప్రయోజనం లేదు అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదివాసీల ఉన్నారు.. ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లేక నిధులు ఏర్పాటు– చేయలేక పోతున్నారు.. జాతి, కులగణన లేనప్పుడు ప్రత్యేక నిధులు కేటాయించడం సాధ్యం కాదని వెల్లడించింది. ఆందరి కులాల దేవుళ్లను గౌరవిద్దాం.. అంతిమంగా మన జాతికి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలను కాపాడుకుందాం.. జాతి గుర్తింపు ఉండాలంటే వేషధారణ ముఖ్యం అని సూచించింది. ములుగు లాంటి ప్రాంతాలలో కాకతీయుల కాలంలో భాష మారింది అని సీతక్క చెప్పారు.

# నవయుగ వైతాళికుడు సురవరం

### గోల్కొండ పత్రికతో దురాగతాలపై పోరాటం

## నేడు సురవరం జయంతి

**హైదరాబాద్, మే 27:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగువర్సిటీకి పెట్టడం ద్వారా ఆ మహనీయుడిని గుర్తించుకున్న వారం అయ్యాం. గతంలో సీఎం కేసీఆర్ సహా మంత్రులు తెలుగువర్సిటీకి పేరు పెడ తామని ప్రకటించినా పదేళ్లుగా ఆ మహానుభావుడి గురించి చర్చించుకోలేదు. ఆయన పేరును యూనివర్సిటీకి పెడతామన్న వారు మళ్లీ మాట్లాడ లేదు. జయంతి సందర్భంగా దండలేసి చేతులు దులుపుకోవడంతోనే కాలం గడిచిపోయింది. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం ఆయన పేరును తెలుగువర్సిటీకి పెట్టి ఆయనకు నివాళి అర్పించిందనే చెప్పాలి. సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న మహబూబ్‌నగర్ జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో జన్మించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపకుల్లో ఒకరైన ప్రతాపరెడ్డి తెలుగు లిపిలో ఆవశ్యక సంస్కరణల గురించి విశేష పరిశోధన చేశారు. సాహిత్యం, చరిత్ర, సంస్కృతి మూర్తీభవించిన మహోన్నతుడు ప్రతాపరెడ్డి. తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి 'గోల్కొండ పత్రిక' స్థాపించి ఎనలేని సేవ చేశారు. ఆనాడు హైదరాబాదులో తెలుగు మాట్లాడే వారే అరుదు. అలాంటి రోజుల్లో ధైర్యంగా తెలుగు పత్రిక స్థాపించి దాని సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించి పత్రికను క్రమం తప్పకుండా వెలువరిస్తూ ఇతోధిక సేవ చేశారు. తన శక్తినంతా ధారపోసి గోల్కొండ పత్రికను నడిపి, తెలంగాణ వాసుల్ని జాగృతం చేసిన మహానుభావుడాయన. తెలంగాణలో కవులులేరు అనే అపప్రథ పోగొట్టడానికి 354 మంది తెలంగాణ కవుల కవితలు, పద్యాలతో 'గోల్కొండ కవుల సంచిక'ను ఆయన వెలువరించారు. ఇది తెలుగు కవితా సంకలనాలలో మణిదీపంగా వెలుగొందుతోంది. తెలంగాణ కవులకు అది ఒక శంఖారావం అయింది. గ్రంథాలయోద్యమ రథసారథుల్లో ప్రతాపరెడ్డి ముఖ్యులు. ఎన్నో సారస్వత విద్యా సంస్థలను నిర్వహించారు. వాల్మీకి రామాయణాన్ని విపులంగా పరిశీలించి ప్రాచ్య, పాశ్చాత్య దృక్పథంతో ఎన్నో చారిత్రక సాంస్కృతిక అంశాలను వివరిస్తూ 'రామాయణ విశేషాలు' అన్న గ్రంథాన్ని రచించారు. అలాగే హిందువుల పండుగలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక సాంఘిక ప్రాముఖ్యం, ఆచార వ్యవహారాలు, పండుగలలోని పరమార్థం తెలుపుతూ రాసిన పుస్తకం 'హిందువుల పండుగలు' విశేషాదరణ పొందింది. సురవరం ప్రతాపరెడ్డి పేరు చెప్పగానే ప్రతి తెలుగువాడికీ గుర్తుకొచ్చే పుస్తకం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'. ఇది ఆయన అంతిమ రచన. అత్యంత ప్రశస్తమైన రచన. వేయి సంవత్సరాల సాహిత్య సంపద ఆధారంగా తెలుగు ప్రజల చరిత్రను స్ఫూర్తిదాయకంగా ఆయన వివరించారు. తెలంగాణకు, తెలుగుకు ఎంతో సేవ చేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కీర్తిశేషుడు అయ్యారు. ఆయన సేవలను స్మరించుకుంటున్నా నేటికీ గుర్తుంచుకునే కార్యక్రమం చేపట్టలేదు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల తరవాత తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి స్మరించుకోవడం స్వాగతించాల్సిన విషయం. తెలుగసాహిత్య చరిత్రలో ఆయనదో పుట ఉంటుందనడంలో సందేహం లేదు.




## సంపాదకీయం




# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు. ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

### ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్



**న్యూఢిల్లీ, మే 27:** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వుడు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ–స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ



**గాంధీనగర్, మే 27:** భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోడీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోడీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోడీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోడీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోడీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోడీ వెల్లడించారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

**ఖమ్మం, మే 27:** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదన్ లాల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ– చేసి పరాజయం పొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్నారు.



# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
28 మే 2025




# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి
- పెదలకు చుట్టంలా భూ భారతి చట్టం
- వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి



**నేటి సాక్షి - జగిత్యాల :** ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..**

గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

**అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టండి**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామనన్నారు.

**ధరణి వ్యవస్థ ప్రజలను భూతంలా పట్టింది**

అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్దం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వ మార్కు**

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్ లు.. ఇంఛార్జి మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. లిపౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ... మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.

**రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..**

పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

**వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..**

మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు.

**ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ..**

రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జెడ్పిసిఓ గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు జగిత్యాల్ కోరుట్ల మెట్ పల్లి డిఆర్డిఓ రఘువరన్, హౌసింగ్ పీడీ ప్రసాద్, డిపిఓ డిఎస్ఓ డి ఎం ఎస్ ఆర్ ఎస్ పి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

## డీఎస్పీ నల్లపు లింగయ్య




**నేటి సాక్షి,నారాయణ పేట, మే 27 :** పెండింగ్ కేసులపై నేర సమీక్ష సమావేశం నిర్వహించి కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి అని జిల్లా పరిధిలో నేరాల నియంత్రణ పై దృష్టి సారించాలని, దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. మంగళ వారం రోజు నారాయణపేట డీఎస్పీ కార్యాలయంలో లిడీఎస్పీ ఎన్ లింగయ్య మక్తల్, మరికల్, కోస్గి పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి డీఎస్పీ అడిగి తెలుసుకొన్నారు. పెండింగ్లో ఉ న్న కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా పోలీసులు సంబంధిత అధికారులతో కలిసి సమన్వయంతో పని చేసి పెంగింగ్ తగ్గించాలని డీఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ..... కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని జిల్లాలో ఇప్పటివరకు నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ఎస్సి ఎస్.టి, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. మిస్సింగ్ కేసులను త్వరగా చేదించాలని అన్నారు. నేరాల నియంత్రణ కోసం నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, అకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పాత నేరస్తులపై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేస్తూ వారిని ప్రతిరోజు తనిఖీ నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో, గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, ప్రజలకు సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి నిరంతరం వాటిని మానిటర్ చేసేవిధంగా ఒకరిని ఏర్పాటు చేయాలని, అలాగే నూతన సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారికి గ్రామాలలో అవగాహన కల్పించి నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేవిధంగా చూడాలని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో సిఐ లు రామ్ లాల్, సైదులు, ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, నవీద్, విజయ్ కుమార్, బాలరాజు మరియు స్టేషన్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు






**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే, కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారులు, మరియు పోలీస్ అధికారులు అన్నారు. పట్టణంలోని మరియు రూరల్ ప్రాంతాలలోనూ నిర్వహిస్తున్న విత్తనాల షాపులను మరియు ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారితో పాటు పోలీస్ అధికారులు వన్ టౌన్ సిఐ మోతి రాము, మరియు టూ టౌన్ సిఐ రాంనర్సయ్య, మరియు రూరల్ ఎస్సై లు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రికార్డులను, బిల్ బుక్స్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నకిలీ విత్తనాల నిర్మూలనకు కృషి చేయాలని, ఎవరైనా విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని, లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. బిల్ బుక్కులు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని, మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని అన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులపై హత్యాకాండాను అపాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలి

## ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జగిత్యాలలో శాంతి ర్యాలీ




**నేటి సాక్షి -జగిత్యాల ప్రతినిధి :** ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న హత్యకాండను అపాలని ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం జగిత్యాల లో వామపక్ష, ప్రజాతంత్ర, అంబేద్కర్ వాదుల, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నాయకులు శాంతి ర్యాలీ నిర్వహించారు.

**ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపేయండి**

ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగర్ వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి కాల్పుల విరమణ ప్రకటించాలని పేర్కొన్నారు. ఆదివాసులపై ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితొ విచారణ జరిపించాలని, అలాగే రాజ్యాంగం లోని 5, 6వ షెడ్యూల్ ని అమలుపరిచి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అమరుల భౌతిక కాయాలన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వానికి నాయకులు విజ్ఞప్తి చేశారు. జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కని ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని ప్రజలకు ఈ వాస్తవాలు తెలియ నీయకుండా వారిని మతమౌడ్యులుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ప్రజలు మేలుకోకపోతే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఈ విషయాల్లో ప్రజలు ప్రశ్నించే గొంతులకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, పౌర హక్కుల సంఘం నాయకులు పొన్నం రాజమల్లు, భారత్ బచావో నాయకులు పిట్టల నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చింత భూమయ్య, గల్ఫ్ బాధిత సంఘం నాయకులు జిల్లా రవి గౌడ్ ,డి ఎల్ పి ఓ జిల్లా అధ్యక్షులు ఈ ప్రమోద్ కుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు గాజంగి రాజేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కగార్ ఆపరేషన్‌పై న్యాయ విచారణ జరుపాలి



- ఎన్ కౌంటర్ లను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి
- బూటకపు ఎన్ కౌంటర్ వల్లే శవాలను ఇచ్చేందుకూ భయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల 2వ రోజు హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉ ద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేంద్రం చేసిన బూటకపు ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. చత్తీస్ ఘడ్ లో జరిగింది బూటకపు ఎన్ కౌంటర్ అయినందు వల్లనే నక్సల్ శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు భయపడుతున్నారని విమర్శించారు. ఈ దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులను పట్టు కోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని, అందుకే దేశ పౌరులైన మావోయిస్టులను చంపి ప్రధాని నరేంద్ర మోడీ సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులతో చర్చలకు సిద్ధపడిన కేంద్రం ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరిపేందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. టెర్రరిస్టులకంటే మోడీకి కమ్యూనిస్టులంటేనే భయమని, అందుకు ఎన్ కౌంటర్ ల తరువాత శవాలను ఇచ్చేందుకూ భయపడుతున్నాడని అన్నారు. ఇటీవల కాలంలోనే వందలమంది మావోయిస్టులను చంపివేశారని, కమ్యూనిస్టులను తుడిచి పారేస్తామని మోడీ, అమిత్ షా ప్రగల్భాలు పలుకుతున్నారని, అలాంటి వారందరికి హిట్లర్, ముస్సోలినీ గతే పడుతుందని హెచ్చరించారు. దేశంలో అన్ని ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలని, అందరూ ఏకమైతే ఎదుర్కొనే శక్తి బూర్జువా పార్టీలకు ఉ ండదని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ తో జత కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని, అది కేసిఆర్ కు కవిత రాసిన లేఖతో స్పష్టం అయిందని అన్నారు. దేశంలో అంబానీ, ఆదానీలకు ఊడిగం చేసే మోడీతో జతకట్టేందుకు సిద్ధపడుతావా కేసిఆర్ అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులను బతికించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని అన్నారు. ఎన్నో పార్టీ లు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజాప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావస్తుందని, వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలి :బిసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

రెండవ రోజు సిపిఐ మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభను ప్రారంభించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మార్చివేసి మను వాదాన్ని తీసుకువచ్చేందకు ప్రయత్నిస్తున్నదన్నారు. అలాగే ఆపరేషన్ కగార్ పేరుతో, వక్ఫ్ బిల్లు పేరుతో దాడి తీవ్రం చేస్తూ ముస్లింలు, క్రిష్టియన్ లను, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారన్నారు. అందుకే దేశంలో అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం పెరిగిందని, ప్రపంచంలో మన దేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దొంగ లెక్కలు, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంపద రెట్టింపు కాలేదని, కేవలం అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయమే పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మన పాత్ర ఉందని, అసెంబ్లీలో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై గళమెత్తడంలో ముందున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే సిపిఐ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ ను రాష్ట్ర రెండో రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, హైదరాబాద్ మాదిరిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని, సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని, స్థానికులకు ఉద్యోగాలు రావాలన్నారు. వీటి సాధన కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మహాసభల ఆహ్వాన సంఘం అద్యక్షుడు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ హసన్ పర్తి మండలంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. మండలంలో ఎందరో కమ్యూనిస్టు వీరులు ప్రజల కోసం పోరాడి అమరులయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత సిపిఐ జిల్లా మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభకు అద్యక్షవర్గంగా మంచాల రమాదేవి, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , బత్తిని సదానందం, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, వేల్పుల సారంగపాణి, మాలోతు శంకర్ వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా,పనాస ప్రసాద్, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, నద్దునూరి అశోక్ స్టాలిన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కృష్ణ మండలంలో కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కృష్ణ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ్**



**నేటి సాక్షి, నారాయణపేట, మే 27:** పేట జిల్లాలోని కృష్ణ మండల రైతు వేదిక లో బుధవారం నాడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు గౌరవ మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా శ్రీ వాకిటి శ్రీహరి గారిచే చెక్కులు అందజెడం జరుగుతుందని కృష్ణ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్యపగౌడ్, మండల యు-వజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సరప్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల ప్రజలు , లబ్ధిదారులు , రాజకీయ నాయకులు , కార్యకర్తలందరూ పాల్గొనాలని కోరుతున్నాము

## గుంతల మాయమైన ధన్వాడ, కంసాన్పల్లి రహదారి



**నేటి సాక్షి,నారాయణపేట, మే 27 :** మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు గత 20 రోజుల నుండి గుంతలు పడి వాహనాలకు ప్రజలకు పోవడానికి నానా ఇబ్బందులు పడుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోలేని, అధికారులు తక్షణమే ఇట్టి రోడ్డును మరమ్మతులు చేసి వర్షాకాలంలో అనేకమంది ప్రజలు రహదారుల్లో గుంతలో పడే ప్రమాదం ఉంది. కాబట్టి వీటి పనులు వెంటనే ప్రారంభించాలని నారాయణపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేనియెడల కంసాన్పల్లి గ్రామవాసులు మరియు ధన్వాడ ప్రజలు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## గంజాయి తరలిస్తున్న ఇరువురి అరెస్ట్

**నేటి సాక్షి, మెట్ పల్లి :** గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.మంగళవారం ఎస్ ఐ మాట్లాడుతూ సాయంత్రం పెట్రోలింగ్ చేస్తుండగా అబ్దుల్ సోహెల్ మరియు మరొక మైనర్ బాలుడు హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ పైన కోరుట్ల వైపు నుండి మెట్ పల్లి వైపు వస్తున్నారు. వారు ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించగా వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నిషేధిత గంజాయి నూట ఇరవై గ్రాములు పట్టుబడింది.ఆ గంజాయిని, వారు ఉపయోగించిన వాహనాన్ని రెండు మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**పేట సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రాం.**



**నేటి సాక్షి నారాయణపేట, మే 27:** ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న పకుక్కింగ్ స్వీపింగ్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు గత 6 నెలలుగా పెండింగ్ లో ఉ న్నాయని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎఓ జయసుధకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారము రోజు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడుతూ ఇచ్చే వేతనం అర కొరవేతనము అది కూడా 6 నెలలుగా పెండింగ్లో ఉండడం కారణంగా కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల కూడా ప్రతి నెల ఒకటో తారీకు రోజుని వేతనాలు అందివ్వాలని ఏఓ జయసుధ గారి దృష్టికి తీసుకెళ్లారు కార్మికుల ఖాతాలలో పిఎఫ్ రెగ్యులర్గా జమ కావడం లేదని తెలిపారు. ఈఎస్ఐ కార్డ్స్ ఇప్పటివరకు జారీ చేయలేదన్నారు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం 25వేల రూపాయలు చెల్లించాలని కోరారు. వినతి పత్రం స్వీకరించిన జయసుధ గారు స్పందిస్తూ అదనపు కలెక్టర్ శ్రీ గంగ్వార్ గారి దృష్టికి తీసుకెళ్తాని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ మడివాల్ ఆర్ లక్ష్మమ్మ ,మహేశ్వరి, లక్ష్మి, రాజేశ్వరి ,రాము తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**నేటి సాక్షి / ఉమ్మడి వరంగల్ :** గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ ప్రక్రియ పురోగతి పై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూసేకరణ మొదటి దశలో గుర్తించిన రైతులకు జూన్ 30నాటికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖకు అందించాల్సిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. భూసేకరణ అయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్



డీఈ చైతన్య, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు విజయ లక్ష్మీ, జ్యోతివరలక్ష్మి దేవి, జగన్ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి అనార్థాలపై యువతకు అవగాహన కార్యక్రమం

- గంజాయి వద్దు చదువే ముద్దు
- బీర్పూర్ ట్రైనింగ్ ఎస్సై రాజు

**నేటి సాక్షి - ధర్మపురి ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ సూచనల మేరకు యువతలో గంజాయి నిర్మూలన అవగాహనలో భాగంగా బీర్పూర్ మండలం తుంగూరు లోని ప్రైవేట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్లో శిక్షణ తీసుకుంటున్న యువకుల కు గంజాయి అనార్థాలపై అవగాహన కార్యక్రమం బీర్పూర్ ట్రైనింగ్ ఎస్సై రాజు నిర్వహించారు. గంజాయి ఇతర డ్రగ్స్ త్రాగడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, దాని ద్వారా బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని య-ువకులకు తెలియజేశారు. సెలవులలో దొరికిన సమయాన్ని కంప్యూటర్ శిక్షణ కోసం వినియోగి స్తున్నందుకు వారిని అభినందించారు మరియు మంచి అలవాట్లతో మంచి భవిష్యత్తు ఉంటుందని వారికి తెలియజేశారు. యువతపై వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తారని వారికి తెలియజేసి ఎవరు కూడా వారి తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చెడు అలవాట్లు కు గురికాకుండా ఉండాలని తెలియజేశారు. ఎవరైనా గంజాయి కి



అలవాటు పడిన, గంజాయి అమ్మిన, కొన్న, పోలీస్ వారికి తెలియజేయాలని చెప్పారు. బీర్పూర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656828 కి తెలియపరచాలని చెప్పారు. యువత ముఖ్యంగా ధూమపానం మద్యం గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని ఘంటా పథంగా చెప్పారు.గంజాయి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY
బుధవారం
28 మే 2025





# ఆర్సీబీకి అత్యంత కీలకం

**లక్నో:** 65 రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ 2025 చివరి దశలో ఇవాళ చివరి మ్యాచ్ లక్నో వేదికగా జరగనుంది. ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ ఆర్సీబీకు అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే ప్లే ఆఫ్‌కు చేరినప్పటికీ ఇవాళ గెలిస్తే టాప్2లో చేరుతుంది. ప్రయోజనం పొందుతుంది. టాప్2లో చేరేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విజయంతో సీజన్ ముగించేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఇవాళ తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18లో ప్లే ఆఫ్ నాలుగు జట్లు ఎప్పుడో ఖరారైనా ఇవాళ్టి మ్యాచ్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఎందుకంటే ప్లే ఆఫ్‌లోని నాలుగు జట్లలో ఒకటైన ఆర్సీబీ టాప్ 2లో నిలిచేందుకు ఇదే చివరి అవకాశం. ప్రస్తుతం ఆర్సీబీ మూడో స్థానంలో ఉండగా ముంబై ఇండియన్స్ నాలుగో స్థానంలో ఉంది. 13 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉన్న ఆర్సీబీ చివరి మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలిస్తే 19 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్‌ను వెనక్కి నెట్టి టాప్ 2లో చేరుతుంది. టాప్ 2లో చేరిన జట్లకు ప్రయోజనాలు ఉన్నాయి. క్వాలిఫయర్1లో గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ ఓడినా వెనక్కి వెళ్లదు. ఫైనల్ చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. అందుకే టాప్ 2 అనేది ఐపీఎల్‌లో చాలా కీలకం. ప్రస్తుతం టాప్ 2లో పంజాబ్ కింగ్ లెవెన్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ లెవెన్ 19 పాయింట్లతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ముంబైని తన చివరి మ్యాచ్‌లో ఓడించడం ద్వారా అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఇక గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు ఆర్సీబీ విజయం సాధిస్తే 19 పాయింట్లతో రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది. గుజరాత్ మూడో స్థానానికి పడిపోతుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ నిలబడితే చాలు ఇక మ్యాచ్ ఆర్సీబీ చేతికి వచ్చినట్టే. అదే సమయంలో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు రజత్ పాటిదార్, జితేష్ శర్మ, షెఫర్డ్, కృనాల్ పాండ్యా, టీమ్ డేవిడ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌కు సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్ కావడంతో కాస్త బలం ఉంటుంది. చివరి మ్యాచ్ కావడంతో విజయంతో సీజన్ ముగించాలనే ఆలోచనతో ఉంది. లక్నో పిచ్ బ్యాటింగ్ అనుకూలమైంది. ఇక్కడ జరిగిన మూడు మ్యాచ్‌లలో 200 దాటి స్కోరు నమోదైంది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవచ్చు. ఎలాంటి వర్షసూచన లేదు.




## స్వైటెక్, కార్లోస్ అల్కరాస్
# శుభారంభం

**ఫ్రెంచ్ :** ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. సోమవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 6-3, 6-3తో రెబెకా స్రాంకోవా(స్లోవేకియా)ను ఓడించింది. గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్.. 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి రెబెకా 3-1 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా 10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రడుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (4-7), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్ లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.



# అమ్మాయితో అలా అడ్డంగా దొరికిపోయాడు





**పంజాబ్:** ఈ అర్ష్‌దీప్ సింగ్ ఓ అమ్మాయితో సోషల్ మీడియాలో చాట్ చేసిన వీడియో స్క్రీన్ షాట్ వీడియో వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో లీక్ సదరు యువతే బట్టబయలు చేసినట్లు తెలుస్తోంది. ఈ చాట్‌లో ఎలాంటి అసభ్యకరమైన మెసేజులు లేవు. కేవలం ఏం చేస్తున్నావ్? మీ ఇల్లు ఎక్కడ? వంటి ప్రశ్నలు మాత్రమే అర్ష్‌దీప్ సింగ్ సదరు యువతిని అడిగాడు. దానికి ఆ అమ్మాయి సమాధానం చెప్పింది. అలాగే ఆ అమ్మాయి ఫోటో సూపర్ అంటూ అర్ష్‌దీప్ సింగ్ కూడా సింబల్ పెట్టాడు. ఈ చాట్‌కు సంబంధించి వీడియో నెట్టింటా వైరల్ అవుతోంది. అయితే, దీనిపై క్రికెటర్ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సదరు యువతే ఈ చాట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో పెట్టింది. ఇలా టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చాట్ చేసి మరీ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. ఇందులో కేవలం అర్ష్‌దీప్ సింగ్ ఆ అమ్మాయితో మాట్లాడటానికి మాత్రమే ప్రయత్నించాడు. సదరు యువతి ఆ చాట్ స్క్రీన్ షాట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసేసింది. ఈ వైరల్ వీడియోపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వస్తున్నాయి. కొంత మంది అర్ష్‌దీప్ సింగ్‌ను విమర్శిస్తుండగా.. మరికొంతమంది అనవసరమైన ఈ విషయాలపై ఎందుకు దృష్టి అని వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాదు ఆ అమ్మాయి సోషల్ మీడియా వేదికగా అర్ష్‌దీప్ సింగ్‌తో చాట్ చేసిన స్క్రీన్ షాట్‌లను వీడియోను ఎందుకు షేర్ చేయాలి అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. అయితే ఈ వీడియో లిక్‌పై అర్ష్‌దీప్ సింగ్ ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన కూడా ఆయనకు సంబంధించిన ప్రతినిధులు కూడా చేయలేదు. ఈ సీజన్లో అర్ష్‌దీప్ సింగ్ 12 మ్యాచుల్లో.. 11 ఇన్నింగ్స్ ఆడి.. 16 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లతో పాటు బంతి కూడా అద్భుతంగా రాణిస్తాడు అర్ష్‌దీప్ సింగ్. పంజాబ్ కింగ్స్ తరఫున ప్రస్తుతం ఆడుతున్నాడు. అయితే ఈ చాట్ లీక్ అవ్వడంతో అర్ష్‌దీప్ సింగ్ తాజాగా ట్రెండింగ్‌లో నిలిచారు. ప్రస్తుతం ఈ వీడియో ఇంస్టాగ్రామ్ వేదికతో పాటు స్నాప్ చాట్ లో కూడా వైరల్ అవుతుంది. పంజాబ్ కింగ్స్ జట్టులో ఎంతో కీలకంగా ఉన్నాడు అర్ష్‌దీప్ సింగ్.

# క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్

## క్రికెట్ చరిత్రలోనే రికార్డు నమోదు

**ఇంగ్లాండ్:** క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్ నమోదైంది. ఓ జట్టు కేవలం 2 పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో క్రికెట్ హిస్టరీలో ఇదే అత్యల్ప స్కోర్‌గా రికార్డ్ నమోదైంది. అంతేకాకుండా ప్రత్యర్థి జట్టు భారీ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన స్కోర్ కార్డ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంగ్లాండ్ కౌంటీ లీగ్‌లో భాగంగా నార్త్ లండన్-రిచ్మండ్ జట్ల మధ్య ఆదివారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే ఈ అరుదైన ఫీట్ నమోదైంది టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ టీమ్ 45 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 426 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇక 427 పరుగుల భారీ ఛేదనలో రిచ్మండ్ 5.4 ఓవర్లలో కేవలం 2 పరుగులే చేసి ఆలౌటైంది. ఈ జట్టులో ఏకంగా 8 మంది బ్యాటర్లు పరుగుల ఖాతా తెరవకుండానే వరుసగా ఔటై పెవిలియన్ బాట పట్టారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యల్ప స్కోర్ ఇదే. 1810లో 6 పరుగులు ఉండగా, తాజా మ్యాచ్‌తో రిచ్మండ్ ఈ చెత్త రికార్డ్ మూటగట్టుకుంది. దీంతో ఇది క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్‌గా చరిత్రకెక్కింది.




# ఐపీఎల్ ఫైనల్‌కు భారత త్రివిధ దళాలు

**అహ్మదాబాద్:** ఐపీఎల్ ముగింపు దశకు చేరుకుంది. జూన్ 3న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ ఫైనల్‌ను కాస్త ప్రత్యేకంగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన భారత సాయుధ దళాలను ఫైనల్ మ్యాచ్‌కు ఆహ్వానించింది. ఈ సందర్భంగా వారిని సత్కరించాలని బోర్డు నిర్ణయించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.'ఆపరేషన్ సిందూర్‌ను మన సాయుధ దళాలు విజయవంతం చేశాయి. ఆ సమయంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన శౌర్య, పరాక్రమాలు అద్భుతం. దేశ రక్షణ కోసం వారి నిస్వార్థ సేవ దేశానికే స్ఫూర్తిదాయకం. అందుకే ఐపీఎల్ క్లోజింగ్ సెలబ్రేషన్స్ మన సాయుధ దళాలకు గౌరవార్థం అంకితం ఇవ్వాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, మిలిటరీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే చాలా మందికి ఇష్టం. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు' అని సైకియా వెల్లడించారు. ఫైనల్ వేదిక అహ్మదాబాద్ స్టేడియంలో జరగనున్న ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయకుల ప్రదర్శనలతో పాటు మిలిటరీ బ్యాండ్స్‌తో పరేడ్ కూడా ఉండే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.



ఆర్మీతోపాటు క్రికెట్ మాజీలు, బీసీసీఐ ప్రముఖులు కూడా ఈ ఫైనల్‌కు హాజరు అయ్యే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో భద్రత కూడా మరింత పటిష్ఠంగా ఉండనుంది.కాగా, ఇవాళ్టితో లీగ్ మ్యాచ్‌లు పూర్తి కానున్నాయి. ఇక మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్, జూన్ 01న క్వాలిఫయర్ 2, జూన్ 03న ఫైనల్ జరగనున్నాయి. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్‌లో ఆడనున్నాయి.






# కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ

## అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు

మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు- చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్-టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టు-కున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.




# షష్టిపూర్తి ఓ ఫ్యామిలీ డ్రామా

## దర్శకుడు పవన్ ప్రభ వెల్లడి

డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన ప్రధాన పాత్రల్లో రూపేశ్ హీరోగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై పవన్ ప్రభ తెరకెక్కించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ మూవీలో ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రను పోషించారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు పవన్ ప్రభ మూవీ విశేషాలను మీడియాకు వివరించారు. షష్టిపూర్తి' గురించి చాలా చోట్ల తిరిగాను. ఇళయరాజా గారు కావాల్సిందే అని ముందు నుంచీ ఫిక్స్ అయ్యాను. ఇళయరాజా గారు ఎలా వస్తారు? అని చాలా మంది అంటుండేవారు. ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ క్యాస్టింగ్ కావాల్సి ఉంటుంది. ఇలాంటి చిత్రాలకు డేట్లు- అడ్జస్ట్ అవ్వాలి. షూటింగ్‌కి టైం పడుతుంది. కానీ నేను ఈ సినిమానే చేయాలని ఫిక్స్ అయ్యాను. అందుకే ఇన్నేళ్లు పట్టింది. మాది చాలా పెద్ద ఉమ్మడి కుటుంబం. నాకు అందరి ప్రేమ తెలుసు. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మ, పెద్దమ్మ, మేనత్త ఇలా అందరి మధ్య పెరిగాను. కానీ ఇప్పుడు కొందరికి అమ్మానాన్నలు కూడా బరువు అవుతున్నారు. నడి రోడ్డు మీద వారిని వదిలేస్తున్నారు. అమ్మానాన్నల గొప్పదనాన్ని, ప్రేమ విలువను చెప్పాలనే ఉద్దేశంతోనే 'షష్టిపూర్తి'ని తీశాను. షష్టిపూర్తి' విషయంలో నేను ముందు నుంచీ చాలా క్లారిటీతో ఉన్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారిని నేను మళ్లీ రెండో టేక్ అని అడగాలంటే ఎంత ధైర్యం కావాలి. ఎందుకు అని వారు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పేలా, క్లారిటీ- ఇచ్చే స్థాయిలో నేను ప్రిపేర్ అవ్వాలి. అసలు వాళ్లు ఎలా చేయాలో చెప్పే స్థాయిలో నేను ఉండాలి. వాళ్లని యంగ్ లుక్‌లోకి తీసుకెళ్లి.. మళ్లీ ఓల్డ్ లుక్‌లోకి తీసుకు వచ్చాను. ఓ స్ట్రిక్ట్ మదర్ ఎలా ఉంటారో అలానే చూపించాను. ఓ జోవియల్ ఫాదర్ ఎలా ఉండాలో అలా రాజేంద్ర ప్రసాద్ గారిని చూపించాను. పాటల సిట్యువేషన్‌ను తీసేసి కథను చెప్పమని ఇళయరాజా గారు అన్నారు. ఎక్కడ పాట రావాలో నేను చెబుతాను అని ఆయనే చెప్పారు. ఇక ఫస్ట్ కంపోజిషన్ కోసం మళ్లీ వెళ్లాం. సిట్యువేషన్ చెప్పిన వెంటనే హార్మోనియం మీద పల్లవి ప్లే చేసి వినిపించారు. 'ఇది సరిపోతుందా? మీరు ఆశించినట్టుగా ఉందా? ఇంకా ఏమైనా -చేద్దామా?' అని ఇళయరాజా గారు అన్నారు. ప్రతీ పాటకు మాకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. అన్ని పాటల్ని క్షణాల్లో కంపోజ్ చేసి ఇచ్చారు. చైతన్య ప్రసాద్ , రెహమాన్ , కీరవాణి ఈ చిత్రానికి మంచి పాటలు రాశారు. రూపేశ్, ఆకాంక్ష ఇద్దరూ అద్భుతంగా నటించారు. రూపేశ్ కారెక్టర్‌లో చాలా షేడ్స్ ఉంటాయి. ఆకాంక్ష అచ్చమైన తెలుగమ్మాయి పాత్రలో కనిపిస్తారు. ఆమె పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తరువాత ఆమెకు మరింత మంచి భవిష్యత్తు ఉంటుంది. 'షష్టిపూర్తి' అనేది పూర్తిగా కల్పిత చిత్రమే. ఇందులో ఉండే పాత్రల్లా బయట బతకలేరు. రాజేంద్ర ప్రసాద్ గారు పోషించిన పాత్ర బయట కనిపించదు. ఇలాంటి కథను నమ్మి పెట్టుబడి పెట్టడం అంటే మామూలు విషయం కాదు. మనం కథను చెప్పేటప్పుడు.. మనం ఏం ఫీల్ అవుతామో.. అవతల ఉన్న నిర్మాత కూడా అదే ఫీల్ అయితే సినిమా ముందుకు వస్తుంది. ఇలాంటి చిత్రాల్ని డైరెక్ట్ చేయడం కంటే ప్రొడ్యూస్ చేయడం కష్టం. మంచి ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా మా 'షష్టిపూర్తి' రాబోతోంది. కొన్ని రోజుల పాటు- ఈ చిత్రం అందరినీ వెంటాడుతూ ఉంటుంది. నా చిత్రం పెరుగన్నం లాంటిది. సెన్సార్ వాళ్లు మా చిత్రానికి ఒక్క కట్ కూడా చెప్పలేదు.

# ఛాంబర్ ద్వారానే టిక్కెట్ల పెంపు అభ్యర్థనలు

- నా సినిమా అయినా సరే.. వ్యక్తిగతంగా రావద్దు
- డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు



**అమరావతి, మే 27 :** థియేటర్ల మూసివేత అంశంపై పెద్ద రగడ జరుగుతోంది. ఇప్పటికే ఈ అంశంపై పవన్ కల్యాణ్ సీరియస్‌గా స్పందించారు. దానిపై ఇప్పటికే అల్లు అరవింద్, దిల్ రాజు కూడా తమకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చుకున్నారు. పవన్ కల్యాణ్ కే మద్దతు పలికారు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్ మరోసారి ఘాటుగా స్పందించారు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తాజాగా పవన్ కల్యాణ్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కీలక విషయాలను చర్చించారు. అనంతరం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు, వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి సినిమా టికెట్ల ధరల పెంపుకోసం వ్యక్తిగతం రావొద్దని తేల్చి చెప్పారు. 'నా సినిమా టికెట్ ధరల పెంపుకోసం అయినా సరే ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. ఇక నుంచి ఎవరూ వ్యక్తిగతంగా రావొద్దు. అలా వస్తేనే సినిమా ఇండస్ట్రీలో ఐక్యత పెరుగుతుంది. హరిహరి వీరమల్లు సినిమాకు అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. మండలి ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలి. అంతే గానీ తనమన అనే బేధాలు పాటించొద్దు. ఇక నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలో మనకు అందరూ సమానమే. నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. ఇందులో ఎలాంటి తారతమ్యాలు లేవు. అందరూ మనకు సమానమే. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు మేము చూపించలేదు. కాబట్టి ప్రభుత్వంతో అందరూ అలాగే బిహేవ్ చేస్తే బెటర్. టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచనలు చేస్తాం. ఎలా పడితే అలా పెంచకుండా ఒక నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తాం అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలి



**అమరావతి, మే 27:** సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని... ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం... తదితర అంశాలు చర్చకు వచ్చాయి. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనుక గల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటు-లను కావచ్చు, దర్శకులను కావచ్చు... బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు.



# పుష్ప పాత్రను మిస్ చేసుకున్నా

## నారా రోహిత్

నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. అలాగే తాను సుందరకాండ అనే సినిమాతో మరో నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- వెల్లడించాడు.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221


## క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

**టీబి సూపర్ వైజర్ మహేష్ వెల్లడి**



**నేటి సాక్షి - జగిత్యాల ప్రతినిధి :** క్షయ వ్యాధి ప్రాణంతకం కాదని, దీనికి చికిత్స ఉందని టీబి సూపర్ వైజర్ మహేష్ అన్నారు. టీ బి ముక్తభారత్ కార్యక్రమం జిల్లాలోని బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. క్షయ ప్రాణాంతకం కాదని ట్రీట్మెంట్ చికిత్స కలదని డాక్టర్ల ద్వారా నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ టీ మహేందర్ , పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్ కుమార్, సిహెచ్ఓ శ్రీనివాస్ , హెల్త్ స్టాఫ్ మహేష్, శోభన్, వెంకటేష్, మహేందర్, ఎంఎల్ హెచ్పి సౌమ్య, ఏఎన్ఎం జయసుధ , ఆశ కార్యకర్త సునంద, వెలుగొండ ఆశా కార్యకర్తలు చిన్నాపూర్ ప్రజలు పాల్గొనగా వైద్య సిబ్బంది టీ బి పరీక్షలు నిర్వహించారు.

## అద్వానంగా మరికల్ ఆర్టీసీ బస్టాండ్



**నేటి సాక్షి, నారాయణపేట, మే 27 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా మారి గుంతల మాయమై పోయింది. నారాయణపేట జిల్లా ఆర్టీసీ అధికారులు మరికల్ ఆర్టీసీ పై దృష్టి పెట్టడం లేదని పలు గ్రామాల ప్రయాణికులు ఆర్థిక అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో వెదజల్లుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ పక్కన చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. సిసి రోడ్లు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీళ్ళు బస్టాండ్లో పేరుకపోవడంతో గుంతల మయంగా ఏర్పడ్డాయి. జిల్లా స్థాయి అధికారులు స్పందించి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తులు చేపిచ్చి ప్రత్యేక డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పెన్షన్ కోసం అవస్థలు పడుతున్న వృద్దులు



**నేటి సాక్షి,నారాయణపేట, మే 27:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ప్రభుత్వ పెన్షన్ కోసం మంగళవారం వృద్ధులు వికలాంగులు తీసుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ధన్వాడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద గంటల తరబడి నిలబడి తీసుకోవాల్సిన పరిస్థితి వాపోతున్నారు. ధన్వాడ ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద బురదమయంగా ఏర్పడిన ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ కోసం బురుజలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వికలాంగులు వృద్ధులు తెలిపారు. అధికారులు స్పందించి ధన్వాడ ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద మరో వేపిచ్చేలా చూడాలని వృద్ధులు వికలాంగులు అధికారులను కోరుతున్నారు.

## కాకర్లకు డాక్టరేట్ ఓ వరం

**నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట,మే 27 :** కాకర్ల భీమయ్యకు డాక్టర్ రావడం ఒక వరం అని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి అన్నారు. ముదిరాజ్ అభినందన సన్మాన కార్యక్రమ మహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కాకర్ల భీమయ్యను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ బార్డర్ కర్ణాటక రాష్ట్ర సమీపాన ఉన్న నారాయణపేట లోని సామాన్య వ్యక్తికి డాక్టర్ రావడం నిజంగా నారాయణపేటకు అదృష్టమని ఆమె అన్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉచిత తాగునీటి సౌకర్యం ఇలాంటి తదితర కార్యక్రమాలు చేపడుతున్నందుకు డాక్టరేట్ అవార్డు అందించారని గుర్తు చేశారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయనకు డాక్టర్ రావడం గొప్ప వరమని ఆమె కొనియాడారు. ఇలాంటి అవార్డులు మరెన్నో ఆయనకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పూర్తిగా స్వీకరించాలి

**రాష్ట్ర బిజెపి నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** మంగళవారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో వడ్ల సేకరణ కేంద్రాన్ని సందర్శించిన మెంటపల్లి పురుషోత్తం రెడ్డి , రైతులు వడ్ల కేంద్రానికి తెచ్చి నెలరోజులైనా తూకాలేసి మిల్లులకు చేరవేయడంలో అధికార యంత్రాంగం విఫలమైన తీరు చందాపూర్ గ్రామంలో స్పష్టంగా కనబడుతుంది . దాదాపు నెల రోజుల నుండి రైతులు వడ్ల సేకరణ కేంద్రాలలో వడ్లు పోసి నిరీక్షిస్తున్నప్పటికీ అధికారుల సమన్వయ లోపం వల్ల, తూకాలు వేయడంలో, తూకం వేసిన సంచులను లారీలకు ఎత్తకపోవడంలో, ఎత్తిన ఒడ్లను మిల్లర్లు దింపుకోకపోవడం వల్ల, జరిగిన జాప్యం నేడు రైతులు పాలిట షరాగతంగా చందాపూర్ గ్రామంలో ఏర్పడ్డది , అకాల వర్షాల కారణంగా ఒడ్లు మొలకలు వచ్చే పరిస్థితిలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మిల్లులకు పంపిన వడ్లలో రెండు నుంచి పది కిలోల మధ్యన తరుగు కింద తగ్గించి మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తున్నారని రైతులు తలలు కొట్టుకున్న, అధికారులు పాలకులు చోద్యం చూస్తున్న విషయం చాలా హాస్యస్పదంగా ఉంది మీకు తెలిసి మిల్లర్లు తరుగు కట్ చేస్తున్నారా? లేక తెలియక కట్ చేస్తున్నారా! అధికారులు పాలకులు రైతులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా మొలకలు వచ్చిన తడిసిన ఒడ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో వాటిని త్వరగా సేకరించి తరుగు కట్ చేయకుండా రైతుకు పేమెంటు చేయవలసిందిగా మేము రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాతోపాటు మాతో పాటు మండల బిజెపి అధ్యక్షుడు సందా వెంకటేశ్వర్లు , జిల్లా కౌన్సిల్ నెంబర్ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, గ్రామ సీనియర్ నాయకులు పెంటయ్య , వెంకటేష్ ,గ్రామ బిజెపి భూత అధ్యక్షులు. సంపత్ కుమార్ డాకేష్ తిమ్మయ్య ఎల్ల స్వామి వినోద్ రాఘవేందర్ రైతులు పరుశురాం ,పి కృష్ణయ్య, పి రామస్వామి , అంజలి రెడ్డి, నాగిరెడ్డి ,రాఘవరెడ్డి వినోద్ మన్యం, వెంకటేష్ మరియు గ్రామస్తులు , రైతులు పాల్గొన్నారు...

# యూట్యూబర్‌చిలుక ప్రవీణ్‌పై ముస్లింల ఆగ్రహజ్వాల

- ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన
- కరీంనగర్‌సీపీకి ముస్లింల ఫిర్యాదు
- కరీంనగర్ వన్ టౌన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు



**నేటి సాక్షి, కరీంనగర్:** ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హైదరాబాద్ యూసుఫ్ గూడకు చెందిన యూ న్యూస్ యూట్యూబర్ చిలుక ప్రవీణ్‌పై ముస్లింలు మండిపడ్డారు. మంగళవారం ఆల్ పార్టీస్ ముస్లిమ్స్ ఆధ్వర్యంలో కరీంనగర్ సీపీ గౌష్‌ఆలంకు వినతి పత్రం సమర్పించారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర ఏసీపీ ఎన్. వెంకటస్వామికి ఫిర్యాదు చేశారు. అనంతరం కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, చిలుక ప్రవీణ్‌పై భారత న్యాయ సంహిత 196, 299, 353(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన 'యూ న్యూస్' ఛానల్ చిలుక ప్రవీణ్ పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని సీపీని ముస్లిం ప్రముఖులు కోరారు. దీనికి సీపీ సానుకూలంగా స్పందించారు. కేసు నమోదు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ కోఆప్షన్ మెంబర్ జమీల్, షౌకత్ అలీ, బీఆర్ఎస్ నాయకుడు షేక్ నిజాముద్దీన్(షఫీ), మత పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మతవిద్వేషాలు రెచ్చగొడితే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ, కరీంనగర్ సీపీకి విజ్ఞప్తి చేశారు. రాబోయే బక్రీద్ మాసంలో ముస్లింల మనోభావాలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే ఉద్దేశంతో ఇలాంటి నీచపు, నీతిమాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, చిలుక ప్రవీణ్‌ను తక్షణమే అరెస్టు చేసి, అతడిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు

- గుంతలమయంగా జాతీయ రహదారి
- కాలువపై రోడ్డు వేశారు





**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** వానాకాలం వచ్చిందంటే బురద నీటిలో ప్రయాణాలు. ఇబ్బందులకు గురవుతున్న ద్విచక్ర వాహనాలు. అనే సోషల్ మీడియా కథనానికి స్పందించిన... కేటి దొడ్డి ఎస్ఐ బిజ్జ శ్రీనివాసులు కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు పై కథనానికి స్పందించి వానా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సొంత ఖర్చులతో మట్టితో కాల్వ బ్రిడ్జి కి రెండు వైపులా బురదమయంగా మారిన రోడ్డును దగ్గరుండి బాగు చేయించడం జరిగింది. మానవతా దృక్పథంతో స్పందించి రోడ్డును బాగు చేయడంతో వాహనదారులు కేటి దొడ్డి మండలం ఎస్సై బిజ్జ శ్రీనివాసులు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించి బురదమయంగా మారిన రోడ్డును బాగు చేయడంలో చొరవ తీసుకున్న కేటి దొడ్డి మండలం ఎస్సై బీజ్జ శ్రీనివాసులు కు నేటి సాక్షి యజమాన్యం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు. సెల్యూట్ ఎస్.ఐ శ్రీనివాసులు

# అహల్య భాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** మంగళవారం జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం డికె. బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా కార్యశాల కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా డేటా సెల్ కన్వీనర్ విజయ భవాని హాజరయ్యారు. దేశం కోసం సనాతన ధర్మం కోసం పోరాడిన వీర వనిత లోకమాత అహల్య భాయి హోల్కర్...రాజమాత అహల్య భాయ్ ఒక సాధారణ కుటుంబంలో పుట్టింది.. ఆమె గొప్ప శివ భక్తురాలు .. 1733లో అతి చిన్న వయసులో వివాహమైన ఆహల్య భాయి గారికి 1754లో ఓ యుద్ధంలో అహల్య భాయి భర్త మరణించడం తో చిన్న వయసులోని రాజ్యాధికారం చేపట్టి 30 ఏళ్లలో పాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తన హయాంలో పెద్ద సంఖ్యలో కోటలు దేవాలయాలు నిర్మించి పరిపాలన సమయంలో దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు మహేశ్వరం చీరలు అను కొత్త నేతను అందుబాటులోనికి తెచ్చింది. ప్రజలు ఈ చీరల పట్ల అత్యంత మక్కువ చూపేవారు. ఈనాటికీ మహేశ్వరం చీరలు మహారాష్ట్రలోనే కాక భారతదేశమంతటా ప్రసిద్ధి చెందాయనడంలో అతిశయోక్తి లేదు. అహిల్యాబాయి మహేశ్వరంలో పెద్ద వస్త్ర పరిశ్రమను స్థాపించింది. సంతానం లేని వితంతువుల ఆస్తులు జప్తు చేయాలనే విధానాన్ని కూడా అహల్యా భాయ్ రద్దు చేసింది. అహల్యా భాయి పాలన మరాఠా సామ్రాజ్య చరిత్రలోసువర్ణ యుగంగా గుర్తుంది పోతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, ఈ కార్యక్రమం కన్వీనర్ రవికుమార్ ఎక్బోటే, కో కన్వీనర్ అక్కల రమాదేవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్,ఈ కార్యక్రమ మెంబర్స్ స్వప్న, శోభారాణి, తదితరులు ఉన్నారు..

# ప్రభుత్వం చెప్పిన సన్నా వడ్లకు బోనస్ ఏది?



## బీఆర్ఎస్ నాయకులు బండారి సునంద్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తామని చెప్పడంతో రైతులు ఈ సీజన్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. క్వింటాల్కు రూ.500 బోనస్ వస్తుందని సంబుర పడ్డారు. అయితే ధాన్యం విక్రయించి రోజులు గడుస్తున్నా బోనస్ డబ్బులు జమ కావడం లేదు. అసలు బోనస్ గురించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అని జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బండారి సునందు అన్నారు.బోనస్ కోసం ఎదురుచూపులు చూస్తున్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు జమ కాని డబ్బులు ఉమ్మడి జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరణ తుదిదశకు చేరుకుంది. మరో వారం పది రోజుల్లో కొనుగోళ్లు పూర్తి కానున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం వెన-ువెంటనే డబ్బులు జమ చేస్తోంది. కానీ సన్నాలకు బోనస్ మాత్రం అందించడం లేదు. సన్నరకం ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. చెప్పినట్లుగానే వానాకాలం సీజన్లో సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ జమ చేసింది. దీంతో యాసంగిలో రైతులు ఎక్కువ శాతం సన్న రకం వడ్లు సాగు చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయం వానాకాలం సీజన్లో సన్నాలు సాగు చేసిన రైతులు చాలామంది ప్రభుత్వం బోనస్ ఇవ్వదేమో అనుకొని దళారులు, వ్యాపారులకు విక్రయించారు. అయితే బోనస్ ఇవ్వడంతో యాసంగి సీజన్లో రైతులు అందరూ. కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. సన్నాల దిగుబడి తక్కువ వస్తాయని తెలిసినా బోనస్ వస్తుందనే ఆశతో రైతులు ఈ సీజన్ లో ఎక్కువ సన్నలు వేశారు. నిధులు విడుదల చేయని ప్రభుత్వం ఆందోళనలో అన్నదాతలు ఆందోళనలు చేశారు. అయితే ఇప్పటివరకు ప్రభుత్వం బోనస్ డబ్బులు జమ చేయలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం సేకరణను అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. కొనుగోళ్లు, చెల్లింపుల వివరాలు వెల్లడిస్తున్నారు, కానీ బోనస్పై వారు నోరు మెదపడం లేదు. ప్రభుత్వం నుంచి కూడా ఇప్పటివరకు బోనస్పై ఎలాంటి ప్రకటన రాలేదు. ధాన్యం అమ్మి రోజులు గడుస్తున్నా.. బోనస్ జమ కాకపోవడంతో రైతులు ఎదురు చూస్తున్నారు. వెంటనే బోనస్ విడుదల చేయాలి. బోనస్ పెండింగ్లో ఉంది డబ్బులు జమ చేయాలని కోరుతున్నారు.ప్రభుత్వం వెంటనే బోనస్ విడుదల చేయాలి అని జోగులాంబ గద్వాల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బండారి సునంద్ గారు అన్నారు.

# 90 శాతం సబ్సిడీపై ఆయిల్ పామ్ మొక్కలు

## ఉద్యానవన శాఖ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి - జగిత్యాల :** ఉద్యానవన శాఖ.. లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఎస్ఓ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై రూ.20 లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ప్రతి ఎకరానికి రూ.4200 సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఖమ్మంలో 30 ఏళ్ల నుంచే సాగు. డిఏఓ భాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాల నుండి ఆయిల్ పామ్ సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారని, ఇక్కడి రైతులు కూడా వరి విస్తీర్ణన్ని తగ్గించి ఆయిల్ పామ్ సాగు చేయాలనీ సూచించారు. యశ్వంతరావుపేటలో ఫ్యాక్టరీకి శంఖుస్థాపన లోహియా సీఈఓ సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4 న ఫ్యాక్టరీ శంకస్థాపన చేస్తున్నామని, ప్రతి రైతు ను బంగారు రైతుగా చేసే దిశగా కంపెనీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా కొత్తగా ఆయిల్ పామ్ పెట్టుకునే రైతులకు బంగారు మరియు వెండి స్కీమ్స్ గురించి వివరించారు. ఎల్డిఎం మాట్లాడుతూ ఆయిల్ పామ్ పెట్టె రైతులకు ఎకరానికి రూ.50,000 టర్మ్ లోన్ ఇస్తున్నామని తెలిపారు వరి నిల్వలు అవసరానికి మించి ఉన్నాయి : జగిత్యాల కలెక్టర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులు పండించే వరి నిల్వలు అవసరానికి మించి ఉన్నాయని, కూలీల కొరత కూడా అధికంగా ఉందని, వరికి వచ్చే చీడపీడల సమస్య ఎక్కవగా ఉండడం వల్ల లాభసాటి పంటలు పండించాలని, ఆయిల్ పామ్ పంట నే దానికి ప్రత్యామ్నాయమని తెలిపారు.ఆయిల్ పామ్ లో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని, ఈ సంవత్సరంలో 3750 ఎకరాలలో ఆయిల్ పామ్ నాటుటకు లక్ష్యం ఉందని తెలిపారు.ప్రతి గ్రామంలో ఆయిల్ పామ్ పై అవగాహన పెంపొందించడానికి లోహియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచారరథాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న కొంతమంది ఆదర్శ రైతులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, ఆర్డీఓ జగిత్యాల్,లోహియా సీఈఓ సిద్ధాంత్ లోహియా, మార్కెటింగ్ మేనేజర్ ప్రదీప్ పట్నాయక్, జగిత్యాల ఎడిఏ తిరుపతి నాయక్, ఉద్యాన అధికారులు, ల్యాండ్ బ్యాంకు మేనేజర్,యూబిఐ చీఫ్ మేనేజర్,లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సీడ్ ఆర్గనైజర్ల దోపిడిని అరికట్టాలి

## ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయినట్లు మోసం చేస్తున్న అర్గనైజర్లు,కంపెనీలు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** మంగళవారం విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ : గద్వాల నడిగడ్డ ప్రాంతంలోని సీడ్ పత్తి వ్యవస్థలో ఆర్గనైజర్ల దోపిడీ వలన రైతులు అనేక రకాలుగా మోసపోతున్నారని, అర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్లిలి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. సీడ్ పత్తి వ్యవస్థలో అర్గనైజర్లు మరియు కంపెనీల దోపిడీ వలన రైతులు అనేక రకాలుగా మోస పోయారని, దీని వలన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని,ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టి రైతులకు మేలుచేయాలని కోరారు. వ్యవసాయ విస్తారణ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు ఇవ్వాలనీ, సీడ్ పత్తి రైతులకు రేట్లు పెంచాల్సిన ఆర్గనైజర్లు,కంపెనీలు రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఒకవేళ నిజంగా ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని ఆర్గనైజర్లు రీ శాంపుల్ పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులను దగా చేస్తున్నారని, నడిగడ్డ ప్రాంతంలో రైతుల పక్షాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చివరి వరకు పోరాడుతుందని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని దీనిపై ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీడ్ పత్తి రైతులకు న్యాయం జరగకపోతే ప్రజాస్వామ్య బద్ధంగా త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని రైతుల మేలుకొరకై పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బల్గర ప్రతాప్, పుట్ట ప్రసాద్, భీమేష్, చంద్ర, గబ్రేల్ తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతితో ఉత్సాహంతో పాటు మరింత బాధ్యతా పెంచుతుంది

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, మే 27 :** పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడం తో పాటు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ గారు నూతనంగా పదోన్నతి పొందిన ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ కి పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహంతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్ అల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ ముదిరాజును కలిసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, నారాయణపేట, మే 27 :** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినోత్సవ సందర్భంగా పూల బోకెను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ డా"వాకిటి శ్రీహరి తదితరులు కలవడం జరిగింది.

## రోడ్డు పనుల పరిశీలన



**నేటి సాక్షి,నారాయణపేట, మే 27 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రము లోని స్థానిక సరస్వతి దేవాలయం వెనకాల రోడ్డు గుంతలమయం కావడంతో ,కాలనీ వాసులు కోరిక మేరకు సూర్యచంద్ర ఫౌండేషన్ తరపున మొరం వేయడం జరిగినది. ఈ కార్యక్రమములోజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి గారు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధన్వాడ మరాఠీ నారాయణ కు అవార్డ్



**నేటి సాక్షి,నారాయణపేట, మే 27:** హైదరాబాద్ బెస్ట్ వెస్టన్ అశోక స్టార్ హెూటల్ నందు జరిగిన 2025 విద్యా సదస్సులో భాగంగా 25 సంవత్సరాలు ఒక పాఠశాల నడిపిస్తూ తన పాఠశాల నుంచి చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తించి ధన్వాడ శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్ శ్రీ మరాఠి నారాయణ గారికి ఎంవీ ఎల్ ఏ సంస్థ ఆధ్వర్యంలో భారత్ జ్యోతి ఆచార్య శిరోమణి పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా డా. విజయ్ కుమార్ షా పద్మశ్రీ అవార్డు గ్రహీత చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది.

## దూరదర్శన్ ఆట-పాట

### సీజన్-2" కు ఎంపికైన.. జానపద గాయని ఆది మల్ల మౌనిక





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణానికి కు చెందిన ఆదిమల్ల మౌనిక సంజీవ దూరదర్శన్ యాదగిరి ఛానల్ లో బుధవారం నుండి ప్రారంభమయ్యే ఆట-పాట సీజన్-2 ఎపిసోడ్ కు ఎంపికయింది. డిగ్రీ పూర్తి చేసుకొని జానపద రంగంలో పీజీ చేస్తున్న మౌనిక, కళలపై తనకున్న మక్కువతో తెలంగాణ జానపద గాయనిగా, వివిధ ఈవెంట్లో సినిమా పాటలు ఆలపిస్తూ, మంచి గాయనిగా రాణిస్తూ ఉంది. ప్రస్తుతం మౌనిక సంజీవ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జానపద రంగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ, టీవీలలో వచ్చే వివిధ కార్యక్రమాలాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, గతంలో మధుప్రియ నిర్వహించిన బతుకుబాట ప్రోగ్రాంలో కూడా సెలెక్ట్ అయి మంచి గాయనిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఆది మల్ల మౌనిక మాట్లాడుతూ, భవిష్యత్తులో ఒక మంచి సింగర్ గా గుర్తింపు పొందా లనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. దూరదర్శన్ ఆటపాట కార్యక్రమంలో ఎంపిక అయినందుకు తెలంగాణ ఉద్యమ కళాకారులు మరియు మిర్యాలగూడ కళావేదిక సభ్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, మౌనిక ను ప్రత్యేకంగా అభినందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
11
బుధవారం
28 మే 2025

# యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్
- యోగాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** భారతీయుల పురాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి లు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక కృష్ణాపురం ఠాణా నుండి నలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల ఆటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 29 నుండి జూన్ 19 వరకు జిల్లాలోని తిరుమల, శ్రీహరికోట, చంద్రగిరి, శ్రీకాళహస్తి, ఎస్వీ జూ పార్కు లో సుమారు వెయ్యి మందితో యోగా ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 10 న తిరుమలలో 5వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్లు 200 మందికి శిక్షణ ఇచ్చి సుమారు 10 లక్షల మందికి యోగా యొక్క ప్రయోజనాలు, ప్రాముఖ్యత తెలిసేలా చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నం లో సుమారు ఐదు లక్షల మంది తో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగాంధ్ర యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలిపి అందరికీ యోగా పట్ల అవగాహన కల్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. నెల రోజుల పాటు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందిరా మైదానం, వినాయక సాగర్ లో ప్రతి రోజు ఉదయం శిక్షకులచే యోగా చేస్తున్నారని ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మందకృష్ణ కి స్వాగతం పలకాలని పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) మే 27 :** నరసింహులపేట ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న గౌ. పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఈ రోజు నరసింహుల పేట మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మందుల పరుశురాములు మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు మరియు అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. నరసింహులపేట మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు

# చిలుక ప్రవీణ్‌పై కేసు నమోదు చేయాలి



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) మే27 :** ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు వాఅలైహి వసల్లం గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యు - న్యూస్ , యూట్యూబర్ జర్నలిస్ట్ చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలని జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఎక్బాల్ అన్నారు. చిలుక ప్రవీణ్ మహమ్మద్ ప్రవక్త పై చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవనీ , ప్రవీణ్ వాడిన భాషను సభ్య సమాజం అస్సహించుకుంటున్నదనీ అన్నారు. ప్రవీణ్ వ్యాఖ్యలు సమాజంలో మతసామరస్యానికి, శాంతికి భంగం కలిగించే విధంగా ఉన్నాయని అంతే గాక ముస్లిం సమాజం యొక్క మనోభావాలను గాయపర్చున్నాయని పేర్కొన్నారు. ఇస్లాం ను అవమాన పరుస్తూ చిలుక ప్రవీణ్ మహమ్మద్ ప్రవక్త పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ , జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణ ముస్లిములు, ముఫ్తీలు, మత పెద్దలు,వివిధ మస్జిద్ ఇమాములు, మౌజనులు, భారీ సంఖ్యలో యువత మంగళవారం నాడు ,చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలని మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారికి దరఖాస్తును సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, ముఫ్తీ ఆలంగిర్, హాఫీజ్ అబ్దుల్ హమీద్ , సయ్యద్ అహ్మద్ రీజ్వీ , మహమ్మద్ వాహెద్ , అసద్ అలీ ఖాన్ , ఫజల్, షేక్ చాంద్, సాబీర్ హుస్సేన్, నదీమ్ ఖాన్, జాకీర్, ముబీన్, ఇలియాస్, ఇర్ఫాన్, సయ్యద్ గోలి ఇమామ్, అలీ అలీం షకీల్ షంషు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి కలెక్టరేట్ జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని,ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపాలని సంబంధిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,తిరుపతి జిల్లా లోని అన్ని బస్సు డిపో మేనేజర్లకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, టాయిలెట్స్ నిర్వహణ, నీటి సౌకర్యం బాగుండాలని ఆదేశించారు. ప్రయాణికులు ప్రయాణించే బస్సులు అన్ని కండిషన్ లో ఉండేటట్లు చూసుకుంటూ ఏదైనా మ-రమ్మత్తులు వచ్చిన వెంటనే మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో వేరే బస్సులను వేయాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత డిపో మేనేజర్లదే అని ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యార్థం, సూచిక బోర్డులను, బస్సు టైమింగ్ వివరాలను మరియు హెల్ప్ డెస్క్ ను ప్రతి బస్టాండు నందు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులకు అవసరమైన బస్సు సమయంలో పట్టిక అందుబాటులో ఉండాలని డ్రైవర్లు కండక్టర్లు చిరునవ్వుతో ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవాలని, ప్రయాణికులు కోరిన చోట వారిని దింపాలని తెలిపారు. బస్సులను క్రమం తప్పకుండ శుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే. ప్రతి బస్సు స్టేషన్ల నందు ప్రయాణికులు. త్రాగడానికి ఆర్ వో త్రాగునీరునే అందించాలని తెలిపారు. బస్ స్టేషన్లలో గల షాపులలో వుండే వస్తువులను ఎమ్మార్పీ ధరలకె అమ్మాలని, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మ రాదని ఆదేశించారు. ఆలా అమ్మిన దుకాణం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎదో ఒక సమయంలో అనుకోకుండా బస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తానాని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి కనితి వెంకట్రావు తిరుపతి బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి రామచంద్ర నాయుడు తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథం తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అంగడి లో వెలసిన ఇల్లు

## అనుమతి అవసరం లేదు నాకు ఒక గుంటకు పట్టా పుస్తకము ఉంది



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుండి గ్రామానికి సంబందించిన అంగడి భూమి లో వలుస కార్మికుడిగా వచ్చిన వొడారి రాజయ్య అను వ్యక్తి వచ్చి అందులో ఒక గుడిసె వేసుకున్నాడు ప్రభుత్వ భూమి కనుక గ్రామ ప్రజలు పేదవాడు కదా అని ఊరుకున్నారు ఇదే అరుసుగా భావించి కొందరు కబ్జాదారులు ధరణి లోని తప్పులను అదునుగా చేసుకొని అతనికి ఒక గుంట రిజిస్ట్రేషన్ చేపించారు దానితో మొదలుకొని ఉన్న అంగడి స్థలాని మొత్తం కబ్జా చేసి దళారులకు రిజిస్ట్రేషన్ చేపించి ప్రభుత్వ భూమిని అన్యకాంతం చేస్తున్నారు ఇది ఇలా ఉండగా గుంట రిజిస్ట్రేషన్ చేసుకున్న రాజయ్య మాత్రం మెల్లి మెల్లిగా అందులో ఇలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించుకున్నాడు ఇదేమిటి అని గ్రామ ప్రజలు ప్రశ్నించగా నాకు గుంట భూమి రిజిస్ట్రేషన్ ఉంది మీరు ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి నాకు అన్ని అనుమతులు ఉ న్నాయ్ అని మాట దాటవేసే ప్రయత్నం చేస్తున్నాడు దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇందులో మర్మం ఏమిటో అంటు పట్టడం లేదు ఒక గుంటే కదా అని వదిలేస్తే మొత్తం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జా కోరుల వశం అవుతుంది అని గ్రామస్థులు వాపోతున్నారు అక్రమ కట్టడాలు అపి ప్రభుత్వ భూములు కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు ఇక నైనా అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# రోడ్లపై శబ్ద కాలుష్యం

## - అరికట్టాలని పోలీసులకు వినతి



**నేటి సాక్షి :జిన్నారం :** రోడ్లపై వాహనాల శబ్ద కాలుష్యం అరికట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి పోలీసులకు వినతి పత్రం అందించారు. ట్రాఫిక్ పర్యవేక్షణ చేస్తున్న అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడుపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బైక్ ల ద్వారా వస్తున్న పెద్ద పెద్ద శబ్దాలను గుర్తించి బైక్ లను సీజ్ చేయాలని ఆయన ఆ విజ్ఞప్తి లో కోరారు.మహిళలు జనాలున్న చోటే పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని,బొల్లారం లో బైక్ ల కారణంగా శబ్ద కాలుష్యం రోజురోజుకూ పెరుగుతుందని అందులో పేర్కొన్నారు. బైకులను నడిపే యువకులు , ఒకే బైక్ పై ముగ్గురు, నలుగురు వెళ్తూ పటాకులు పేల్చినట్టుగా పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని ఇలాంటి వ్యక్తులకు పోలీస్ కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని. అసలు బైక్ నుండి ఎక్కువ శబ్దాలు, పటాకులు శబ్దాలు ఎలా వస్తున్నాయో గుర్తించాలని,సైలెన్సర్ లో పేలినట్టుగా బైకులు నడుపుతూ రాత్రిపూట వెళుతున్నారు కాబట్టి ఈ శబ్ద కాలుష్యం చేస్తున్న యువకులను, మైనర్ పిల్లలు నడుపుతున్న వాహనాలు గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వారి తల్లిదండ్రులని పిలిపించి మాట్లాడాలని కౌన్సిలింగ్ ఇచ్చి, బైకులు సీజ్ చేయాలని ఆయన పోలీసులను కోరారు.

# దేవన్నపేట లో బడిబాట కార్యక్రమం



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ లోని దేవన్నపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జెడ్ పి హెచ్ ఎస్ మరియు యం పి పి ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు కలసి తల్లి దండ్రుల సమావేశం మరియు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు 65 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యల రాంరెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలేపాక అశోక్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, సూరం కర్ణాకర్ రెడ్డి, మరియు ఆటో యూనియన్, గ్రామ మహిళలు పెద్దలు పాల్గొనీ ఎస్ ఎస్ సి మండల టాపర్ వనపర్తి శ్రావ్యను అభినందించడం జరిగింది.

# పిడుగుపాటుతో యువకుడి మృతి..

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ ( కోక్కుల వంశీ ) :** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ (26) అనే యువ గొర్లకాపారి మంగళవారం చోటు చేసుకున్న పిడుగుపాటు ఘటనలో దుర్మరణం చెందాడు. ఈ ఘటన ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామ శివారులో జరిగింది. లక్ష్మణ్ తలపైన పిడుగుపాటు జరిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్టు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. స్థానికులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
28 మే 2025


# సంక్షేమం నిల్.. బాబు గారి రాజబోగం ఫుల్

## జనం మది గెలిచిన జగన్.. కవర్ చేసుకునే పనిలో చంద్రబాబు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :**మహానాడు కాదు.. మరో డ్రామా నాడు కరోనా వంటి కష్టకాలంలో ప్రజా సంక్షేమం ఆపని జగన్ వైయస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మహానాడు మీటింగ్ అంటూ ప్రజలకు మోసం చేయడానికి సిద్ధమైన చంద్రబాబు.. అక్కడ అన్ని లక్షల కోట్లు పెట్టుబడులు. ఇక్కడ ఇన్ని లక్షల కోట్లు అంటూ ప్రజల్ని మళ్ళీ ఏమార్చే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు..యేడాది పాలనలో–కూటమి ప్రభుత్వ అవినీతి పై ధ్వజమెత్తారు.. వైఎస్ఆర్సిపి నాయకులు జానం రవీంద్ర యాదవ్. రేపన సంజీవయ్య. తో కలిసి వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కరెంటు ఒప్పందాలు మొదలుకొని రాష్ట్ర ఆదాయాన్ని తన అనుచారులకు దోచిపెట్టే వరకు కూటమి కుట్రలు చేస్తుంది. పీక్ హౌర్స్ లో కరెంట్ సప్లై పేరిట యూనిట్ కు రూ. 2.11 అదనపు చెల్లింపుల తో రాష్ట్ర ప్రజల పై 11 వేల కోట్ల రూపాయల అదనపు భారం మోపిన చంద్రబాబు సర్కార్ ఐకానిక్స్ భవనాల పేరిట రాజధాని కట్టే ఉద్దేశం ఉన్నప్పుడు వందల కోట్లు వెచ్చించి... ప్రస్తుత సచివాలయం, ప్రస్తుత అసెంబ్లీ, ప్రస్తుత హైకోర్టు ఎందుకు కట్టాలి చంద్రబాబు. అమరావతి లో కేవలం కాంట్రాక్టు వర్క్ లు తద్వారా వందల కోట్ల రూపాయల ముడుపుల కోసం మళ్ళీ మళ్ళీ నిర్మాణనాలంటూ లూటీ చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వ ఆదాయ వనరు గా ఉన్న ఇసుక ను చంద్రబాబు తొత్తులు, పసుపు మూకలు పబ్లిక్ గా పక్క రాష్ట్రాలకు తరలిస్తూ వందల, వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని చంద్రబాబు అండ్ కో తన అనుచారులకు మళ్లిస్తూ ప్రజల్ని పస్తులు పెడుతున్నారు ప్రజల చేతిలో చిల్లి గవ్వ లేకుండా చేసి ఒక పక్క యథేచ్ఛగా అప్పులు, మరోపక్క అడ్డుఅదుపు లేకుండా సహజ వనరులను దోపిడీ చేస్తూ రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తు ను, రాష్ట్ర ప్రజల్ని ఎండమావిగా మారుస్తున్నారన్న చంద్రబాబు. వైసీపీ జగన్ గత ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మహమ్మారి ని ఎదుర్కొంటూనే రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ, పెట్టుబడులు తెచ్చి ప్రజలకు నేరుగా ఆర్థిక చేయూత అందించి ప్రజల కొనుగోలు శక్తీ ని పెంచి తద్వారా రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని ముందుకు తీసుకెళ్ళరు జగన్...చంద్రబాబు యేడాది వెన్నుపోటు పాలన పై ప్రజలు రగిలిపోతున్నారు అని తెలిసి లిక్కర్ స్కామ్.మైనీగ్ స్కామ్ అంటూ అభూత కల్పనలతో ఒక ఫేక్ స్టోరీ ని పచ్చ మీడియా ద్వారా ప్రచారం కల్పించి ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు...వైసీపీ హయాంలో లిక్కర్ ఆదాయం తగ్గితే టీడీపీ హయాంలో లిక్కర్ ఆదాయం పెరిగి మద్యాంధ్ర ప్రదేశ్ మార్చేశారు సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయింది దాన్ని కవర్ చేసుకోవడానికి ఇప్పుడు కడప జిల్లాలో మహానాడు పెడుతున్నారు మహానాడుకు పెడుతున్న ఖర్చు కనీసం ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే పేద ప్రజలకు కొంత మెరుగైన సాయం చేయవచ్చు కానీ ప్రజా సంక్షేమం మరిచి పబ్లిక్ సిటీ చేసుకుంటూ ప్రజలకు ఏదో చేశానని చేస్తున్నానని మరొక్కసారి మహానాడు సభ వేదికగా మరెన్నో అబద్ధాలు చెప్పడానికి చంద్రబాబు సిద్ధమయ్యాడు అయ్యా చంద్రబాబు గారు మీ అబద్ధాల మాటల్ని నమ్మి ఓటు వేసిన పాపానికి ప్రజలు పస్తులు ఉండే పరిస్థితి వచ్చేసింది విద్యార్థులను గాని మహిళలను గాని రైతులలో గాని కూలీలను గాని వ్యాపారస్తులను గాని ఉద్యోగస్తులను గాని ఎవరినైనా గాని పట్టించుకున్న పాపాన పోలేదు చంద్రబాబు..ఆరోగ్యశ్రీకి నిధులు లేవు...అమ్మ ఒడికి నిధులు లేవు. అన్నదాతకు నిధులు లేవు. నిరుద్యోగ భృతికి నిధులు లేవు.. ఇంటింటికి ఉద్యోగానికి నిధులు లేవు...మహిళలకు ఉచిత ప్రయాణానికి నిధులు లేవు.. కానీ చంద్రబాబు గారి కొత్త హెలికాప్టర్ మెర్సిడెస్ బెంజ్ కు నిధులు ఎలా వచ్చాయ్. అదిరిందయ్యా చంద్రం కొత్త ప్యాలెస్..కొత్త హెలికాప్టర్ రాజభోగం అంటే ఇదేలే%ా% బాబు గారికి ఆమాత్రం లెవెల్ ఉండాలి చంద్రబాబు గారు అయ్యా నీ మాటలు విని విని విసిగిపోయాము ఇకనైనా నువ్వు చెప్పిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాయ బాబుగారు అని వైఎస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ఎద్దేవ చేశారు ..

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి!

- రైతులను మోసం చేస్తున్న మధ్య దళారులను అరికట్టాలి
- సిఐటియు!ఏపీరైతు సంఘం డిమాండ్!!




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు లో ప్రైవేట్ మామిడికాయల మార్కెట్ మండీలు, రైతుల పండించిన పంటలకు, ధర లేక, రైతుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, జిల్లా కలెక్టర్, ప్రభుత్వం జోక్యం చేసుకొని, గిట్టుబాటు ధర కల్పించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, ఏపీ రైతు సంఘంహౌ(ఏఐకేఎస్ )మండల కన్వీనర్, టీ. సుభాన్, కోడూరు సిఐటియు ఆఫీసులో విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కోడూరులో 70 మండిలు ఉండగా, 40 మాత్రం సరుకు కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఇక్కడికి సరుకు, కోడూరు, ఓబులవారిపల్లి, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల్లోని నియోజకవర్గంలోని, ఐదు మండలాల నుండి వస్తుందన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రైవేటు మ్యాంగో జ్యూస్ ఫ్యాక్టరీలు, దాదాపు 200 దాకా ఉన్నాయన్నారు. వారు సిండికేట్ఐ గతంలో ఉన్న ధరల కన్నా సగానికి సగంహౌతగ్గించి వేశారని, వీటి పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, వాటి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. నేడు పులిహోర మామిడికాయలు టన్నుఐదు వేలు రూపాయల కొనుగోలు చేస్తున్నారని, గతంలో 15 వేలరూపాయలు ఉండేదన్నారు. తోతపురి, బెంగళూరు కాయలు టన్ను 7000 కు కొనుగోలు చేస్తున్నారని, గతంలో 20 రూపాయలు కొనుగోలు చేశారన్నారు.రూమాని పది రూపాయలు, బెనిష, కిలో 15,రూపాయలు ఉందన్నారు. గతంలో 30 రూపాయలు పైన ఉండేదన్నారు. నాటు, ఆరు రూపాయలు, కొనుగోలు చేస్తున్నారన్నారు. నీలం ఇంకా కోతకు రాలేదు అన్నారు. ఫ్యాక్టరీ ధర బట్టే, వ్యాపారస్తులు బయట మార్కెట్ రెండు, నాలుగో రూపాయలు ఎక్కువ పెడతారన్నారు. ఈ ఏడాది మామిడి కాపు తక్కువహౌఉందన్నారు, ధర పెరగాల్సి ఉందన్నారు. కానీ మధ్య దళారులు,హౌ ధర పెట్టడం లేదన్నారు. మండిహౌదళారులు, రైతుల నుండి సరుకు అమ్మినందుకు, ఐదు శాతం కమిషన్ తీసుకుంటారని తెలిపారు. ఇది చాలా అన్యాయం అన్నారు. రైతుల నుండి మూడు రూపాయలు, వ్యాపారస్తులు నుండి రెండు రూపాయలు, గతంలో ఉండేదని, దాన్ని తిరిగి పునరుద్ధరించాలన్నారు. సూటు, తోపు పేరుతో టన్నుకి 40 కేజీలు రైతుల నుండి తీసుకొని వ్యాపారస్తులకుఇస్తు మోసం చేస్తున్నారన్నారు. మామిడి రైతు అన్ని రకాల వస్తువులు ధరల పెరిగాయి అన్నారు. ట్రాక్టర్హౌదుక్కెలు, కూలీలు ఖర్చులు, ఎరువులు, మందులు రైతు వాడే ట్రాక్టర్ స్పేర్ ధరల పెరగడం, జీఎస్టీహౌవేయడం, రైతులకు భారమైందన్నారు. తవ్వకం కూలీలు ఖర్చు,కోత కూలీలు, రోజు కూలీలు 500 ఒకరికి సరుకు ట్రాన్స్పోర్ట్, లోడ్ చేసినందుకు కూలి ఖర్చు , టన్నుకు 350 రూపాయలు ఇవ్వాల్సిందన్నారు. మామిడి రైతుహౌపెట్టిన పెట్టుబడి, రావడంలేదని, రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో, రైతు గిట్టుబాటు లేక, సబ్సిడీ లేక, జ్యూస్ ఫ్యాక్టరీ, యాజమాన్లు, మధ్య దళారులు,వలన దోపిడీకి గురవుతున్నారు అన్నారు. ప్రభుత్వంహౌజోక్యం చేసుకొని మార్క్ ఫెడ్ ద్వారా, గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కడపలో జరుగుతున్న టిడిపి మహానాడులో మామిడి, బొప్పాయి, అరటి, ఇతర రైతుల సమస్యలపైహౌ చర్చించి న్యాయం చేయాలన్నారు. కోడూరులో మూసివేసిన అప్ప జ్యూస్ ఫ్యాక్టరీ తెరిపించాలని, ఒక భారీ పండ్ల జ్యూస్ పరిశ్రమ, ప్రభుత్వ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు మండలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

- పోలీస్టేషన్ల నందు రిసెప్షన్ పాత్ర కీలకం
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** పోలీస్టేషన్లో నమోదైన కేసులు దర్యాప్తును వేగవంతం చేసి ప్రజలకు సత్వర నయం చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని జూరాల జెన్కో అతిథిగృహ సమావేశ భవనంలో జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించి ఆయా పోలీ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అదికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యక్సిడెంట్ కేసులలో పోలీస్అదికారులు ఏలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు,ప్రాపర్టీ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అదేవిధంగా పోలీస్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీసు అవగాహన కార్య క్రమాలు గ్రామ గ్రామాన నిర్వహిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలని, సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క అధికారి నీతినిజాయితీతో విధులను నిర్వర్తించాలని,ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా విధినిర్వహణలో తనదైన పనితనాన్ని చూపించాలన్నారు. కేసుల నమోదులో నేరస్తులను త్వరగా అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని సూచించారు. పోలీస్టేషన్ల నందు ప్రతిరోజు సిబ్బంది క్రమశిక్షణ మరియు సమయపాలన ను కలిగి ఉండేలా, ప్రతిరోజు రోల్ కాల్ ను నిర్వహించి పర్యవేక్షించాలన్నారు. పట్టణాల నందు బీట్ సిస్టం మరింత పటిష్టంగా నిర్వహిస్తూ ఎలాంటి దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. పోలీ స్టేషన్లో గ్రామాలకు కేటాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. బ్లూ కోర్ట్, డైల్ 100, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విధులను ప్రతిరోజు ప్రతివారం పర్యవేక్షిస్తూ క్రమ బద్ధీకరించాలని సూచించారు. హైవేల నందు భారీ వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేశారా పర్యవేక్షించాలన్నారు. డాబాలలో ఎలాంటి మద్యం సేవించడం మద్యం అమ్మకాలు జరగకుండా ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రోజుల్లో మైనర్లు వాహనాలు నడపకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఒకవేళ నడిపిన ఎడల వారి తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పట్టణాలలో గ్రామాలలో ఓపెన్ డ్రింకింగ్ నిర్వహించకుండా సాయంత్రం నుండి రాత్రి సమయాలలో తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ నెలలో జిల్లావ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలు మరియు పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని తెలుసుకొని పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, కొత్తకోట సిఐ, రాంబాబు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్ బి, ఐ టి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అన్యాక్రాంతం అవుతున్న దళితుల భూమిని కాపాడండి



**నేటి సాక్షి/ఉమ్మడి వరంగల్ :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ శివారులో దళిత పేదలకు దానంగా ఇచ్చిన భూమిని కొందరు వ్యక్తులు నఖిలీ పత్రాలు సృష్టించి అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని, వెంటనే దానిని కాపాడాలని గ్రామస్తులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. పూర్వం నాగారం గ్రామానికి చెందిన దేశాయులుగా పేరు పొందిన వారికి చెందిన భూమి సర్వే నెంబర్ 421, 422, 423, 424 లలో కొన్ని వందల ఎకరాలలో ఉండగా, అందులో నుండి వారు అమ్ముకోగా మిగిలిన 5–25 ఎకరాల భూమిని ఆ గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 0–10 గుంటల చొప్పున దున్నుకొని బతుకుమని దానంగా ఇచ్చారని గ్రామస్తులు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దళితులకు ఇచ్చిన భూమిని ఆక్రమించి, సదరు వ్యక్తులు ఆ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకొని, తమకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. కుక్కముడి రాజారాం, మొగిలి, చంద్రమౌళి, రాజయ్య, బండారి ఎల్లయ్య, సరోజన, అశోక్, రవి, తోట రాజయ్య, ఖిలయ్య, రాము, ప్రవీణ్ కుమార్, బండారి సూరయ్య, జాని, దేవయ్య, చిలువేరు వాణశ్రీ, ఎలుకటి సుక్కయ్య కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**నేటి సాక్షి కోదాడ :**పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలానికీ సీఎం రిలీఫ్ ఫండ్ 49, కళ్యాణ లక్ష్మి 5 చెక్కులు మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం ప్రసన్నకు మంజూరైన చెక్కును మంగళవారం ఆయన మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మీ పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చి న హామీలను నెరవేరుస్తుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో అనంతగిరి మండలం ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పూర్తిస్థాయిలో రహదారులు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. కోట్ల రూపాయల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,బుర్ర పుల్లారెడ్డి,బాబు నాయక్,డేగ కొండయ్య,గుర్రం వెంకటరెడ్డి,బుర్ర నరసింహారెడ్డి,రవి, ధరావత్ సైదులు,మట్టపల్లి రామకోటయ్య,కిరణ్ రెడ్డి,షేక్ దస్తగిరి,వీరన్న,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

**- జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ..**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ. ) :** జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## అమావాస్య సందర్భంగా పండ్లు, వాటర్ బాటిల్స్, స్వీట్ల పంపిణీ

- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: (కోక్కుల వంశీ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1495 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన, పండ్ల, స్వీట్ల మరియూ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.మంగళవారం పెళ్లిరోజు సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు కన్నయ్య దంపతులు, కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి వాస్తవ్యులు వనం రవళి కిరణ్ దంపతులు, అమావాస్య సందర్భంగా కరీంనగర్ వాస్తవ్యులు పాత రాదాకిషన్ పావని దంపతులు, జగిత్యాల వాస్తవ్యులు రుద్రంగి రాఘవేంద్ర శర్మ పావని దంపతులు ఎల్లారెడ్డిపేట వాస్తవ్యులు కదిరె మహిపాల్ గౌడ్ మరియూ కుటుంబ సభ్యులు, పబ్బ కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, పాత సంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

## ముస్లింలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

-షేక్ మౌలాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** కాంగ్రెస్ పార్టీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి సాధ్యపడుతుందని, ముస్లింల ఓట్లతో అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించి, ముస్లిం మైనార్టీలపై తన కున్న చిత్తశుద్ధిని చాటుకోవాలని సంచార ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ మౌలాలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినప్పటికీ రాష్ట్ర మంత్రి వర్గంలో నేటికీ ముస్లిం సామాజిక వర్గానికి స్థానం కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ, సామాజిక రాజకీయ, రంగాలలో అత్యంత వెనకబడి ఉన్న ముస్లిం మైనార్టీలను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలంటే ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి రాష్ట్ర మంత్రి వర్గంలో ఉండితీరాలన్నారు. ముస్లిం ల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల సాధన కొరకు శాసనమండలిసభ్యు లు విద్యావంతులు, సామాజిక వేత్త అమిర్ అలీ ఖాన్ ను తెలంగాణ మంత్రి వర్గం లోకి తీసుకోని, కాంగ్రెస్ పార్టీకి ముస్లింలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

## కాంగ్రెస్ నాయకులు చేసిన రాద్దాంతాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- పట్టణ అధ్యక్షుడుని పరామర్శించిన చల్మెడ



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన తోపులాట, పోలీసుల లాఠీచార్జీలో గాయపడిన సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణిని మంగళవారం వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. అలాగే సోమవారం రోజున కాంగ్రెస్ నాయకులు చేసిన పనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇష్టం వచ్చినట్లు రాద్ధాంతం చేయడం, వారిని అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు బిఆర్ఎస్ నాయకుల పై లాఠీచార్జ్ చేయడం సరైంది కాదన్నారు. పోలీసులు తప్పు చేసినవారిని అడ్డుకోవాల్సింది పోయి.. అడ్డుకున్న వారిపై లాఠీ చార్జ్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వారి వెంట జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, సీనియర్ నాయకులు చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, రాఘవరెడ్డి, ప్రభాకర్ రావు, సత్తార్ తదితరులు ఉన్నారు.

# చంద్రగిరిలో పార్టీకి పూర్వ వైభవం తీసుకు వద్దాం.!

- జగనన్న స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దాం..
- ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగడదాం..
- అధికారపార్టీ అవినీతి, అక్రమాలను అడ్డుకుందాం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎంపికైన నూతన కార్యవర్గంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనే పోరాట పటిమతో పుట్టిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయే అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచు కోవాలని, జగనన్న స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజల్లో ఎండగట్టడానికి నిరంతరం కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రతిపక్షంలో వున్నపుడు పోరాటం తప్ప వేరే మార్గం లేదన్నారు. అధికార పార్టీ నేతలు గ్రామ స్థాయిలో చేస్తున్న అవినీతి, అరాచకాలు, అవినీతి, అక్రమాలను ప్రజల ముందు పెట్టడానికి మీడియా, సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలన్నారు. తిరుపతి రూరల్ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపాటి మ-ునీశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఎవ్వరికి ఏలాంటి కష్టం వచ్చినా అందరూ ఒకటై అండగా నిలబడతామని చెప్పారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమైతే మండల స్థాయిలో పార్టీ జోరుగా పుంజుకుంటుందన్నారు. కేంద్రపార్టీ కార్యాలయం నుంచి ఏ కార్యక్రమం చేయాలన్నా ఒక్కొక్క పంచాయతీ నుంచి ఐదుగురు నాయకులు హాజరైతే వందల మంది రోడ్డు పైకి వచ్చినట్టవుతుందని, పార్టీ కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఎన్ని పనులు వున్నప్పటికీ ఒక గంట సమయం కేటాయించి తప్పక హాజరు కావాలని సూచించారు. అంతకు ముందు రాష్ట్ర పార్టీ నాయకులు చిలమంద మునిక్రిష్ణ, తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, చెంచుమోహన్ యాదవ్ , దామినేటి కేశవులు మాట్లాడుతూ పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా వున్నారని, వారిని నడిపించే నాయకత్వం బలోపేతం చేయడానికే ఈ కమిటీలు వేయడం జరిగిందన్నారు. చంద్రగిరి నియోజక వర్గం పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవులకు వన్నెతెచ్చేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వం తీసుకునే ప్రజా వ్యతిరేఖ నిర్ణయాలను అవగతం చేసుకుని ప్రతి పల్లెలో చర్చకు తీసుకురావాలన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది గడిచిన సందర్భంగా ప్రతి పల్లెలో నిరసన కార్యక్రమాలు చేసి, ప్రజలను ఏ విధంగా ఈ ప్రభుత్వం వంచించిందో అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన మండల పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది

### ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం




**నేటి సాక్షి / ఉమ్మడి వరంగల్ :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసి పోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పని చేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్య వేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతంలా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డగోలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియ జేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29, 30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ**

ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు.

**పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,**

మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో కొంత శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుండి హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం
28 మే 2025




# ఎన్టిపిసి ఈడిసి మిలీనియం హాల్లో పిఎఫ్ పై అవగాహన సదస్సు




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టిపిసి ఈడిసి మిలీనియం హాల్లో పిఎఫ్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కరీంనగర్ పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ నరేష్, పరశురామ్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పీఎఫ్ సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పుట్టిన తేదీలో పొరపాట్లు, కాంట్రాక్టర్లు సరిగా పిఎఫ్ డబ్బులు కట్టకపోవడం, యజమాని మారినప్పుడు, ప్రస్తుతం నెంబర్ పై కాకుండా, పాత నంబర్ పై డబ్బులు జమ చేయడం, 58 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులకు పెన్షన్ రాకపోవడం, గతంలో మ్యాన్యువల్ పద్ధతిలో ఉన్న పీఎఫ్ డబ్బులు ప్రస్తుత పిఎఫ్ నంబర్ లోకి జమ కాకపోవడం, గతంలో ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్లలో పూర్తి ఇంటి పేరు లేకపోవడంతో ట్రాన్స్ఫర్ కాకపోవడం, తదితర సమస్యలు కార్మికులు ఎదుర్కొంటున్నారని, పీఎఫ్ సమస్యలపై కరీంనగర్ పిఎఫ్ ఆఫీస్ కు వచ్చే కార్మికులకు పీఎఫ్ సిబ్బంది సహకరించకుండా, ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకోవాలని హెచ్చరించారు. కార్మిక సంఘాల నాయకులు ఐఎన్టియుసి భూమల చందర్, సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, నాయకులు గిట్ల లక్ష్మారెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు.

# తుడా చైర్మన్ ను అభినందించిన మంత్రి లోకేష్

## పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచన



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కడప వేదికగా తెలుగుజాతి గర్వించేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహానాడు సభలో అత్యంత ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. వేదికపై ఆశీనులైన తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యులు డాక్టర్ దివాకర్ రెడ్డిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఆత్మీయంగా పలకరించి అభినందనలు తెలిపారు. దీంతో ఒక్కసారిగా మంత్రముగ్ధుడైన దివాకర్ రెడ్డి తనకు తుడా చైర్మన్ పదవి ఇవ్వడంతో పాటు ప్రజాసేవలో కొనసాగే భాగ్యం కల్పించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ టిడిపి పార్టీకి విధేయతతో సేవ చేసే సైనికులను తయారు చేయాలని దివాకర్ రెడ్డికి సూచించారు. మహానాడు ఇంత పెద్ద ఎత్తున విజయవంతంగా కొనసాగడం లో ప్రతి కార్యకర్త కృషి ఉందని కొనియాడారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా అందుకు సాగాలని మంత్రి సూచించారు

**దివాకర్ రెడ్డికి ప్రశంసల వెల్లువ**

ఆధ్యాత్మిక నగరం తిరుపతి తుడా చైర్మన్ గా ప్రతిష్టాత్మ పదవి చేపట్టిన డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డికి మహానాడు వేదికగా ప్రశంసల వర్షం కురిసింది. రాష్ట్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు ఆయనకు అభినందనలు తెలుపుతూ ఆత్మీయంగా పలకరించారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవికి వన్నె తేవాలని పలువురు ఆశీర్వదించారు

# పోడు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి




**నేటి సాక్షి, కోటపల్లి :** పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు బ్యాంక్ అధికారుల నుండి నిరాశే ఎదురయింది. కోటపల్లి మండలంలోని సిర్స లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు ఆదివాసి రైతులను బ్యాంక్ చుట్టు తిప్పుకొని చివరికి పోడు రైతులకు ఎవ్వరికీ కూడా లోన్ ఇవ్వము అని తేల్చి చెప్పడాన్ని తీవ్రంగ్ ఖండిస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సిర్స తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు నిరసన చేసి మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం మాట్లాడుతూ పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని రెండు సంవత్సరాల కాలంగా తిరుగుతున్నప్పటికీ క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం ఆదివాసి రైతులను చాలా నష్టపరిచిందని, ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి దృష్టికి మరియు ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ మేడం గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి మరియు ఐటిడిఏ పిఓ గారికి విన్నవించుకోవడం జరిగింది. వీరు ఆదివాసులకు అందుబాటులో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉంది లావాదేవీలు కూడా ఈ బ్యాంకు తోనే ఉన్నాయి కనుక పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు స్పందిస్తూ పైనుండి ఆదేశాలు వచ్చాయి కాబట్టి పోడు రైతులకు క్రాఫ్ లోన్ ఇస్తాము ఒక నెల రోజులు ఓపిక పట్టండి మే నెల మొదటి వారం నుండి క్రాఫ్ లోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు బ్యాంక్ అధికారులు ఏ ఒక్క రైతుకు కూడా క్రాప్ లోన్ ఇవ్వలేదు. పక్కింటి వాళ్లు కానీ, లేదా సంబంధీకులు ఎవరైనా అప్పు ఉన్నచో తమ అకౌంట్లో నుండి అత్యవసర పరిస్థితులలో డబ్బులు తీయకుండా అకౌంట్ కు లాక్ వేయడం ఇదేంటి అని బ్యాంక్ అధికారులు అడిగితే మీ సంబంధికులు అప్పు కడితేనే మీ అకౌంట్ లాక్ తీస్తామని లేకపోతే కుదరదని బ్యాంక్ అధికారులు చెప్పడం సరైనది కాదని అన్నారు ఇప్పటికే ఈ బ్యాంకు యొక్క నిర్వాహకం వలన కొంతమంది ఖాతాదారులు ఇతర బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు కాబట్టి ఇప్పటికైనా బ్యాంక్ అధికారుల తీరును మార్చుకొని ఆదివాసి పోడు రైతులందరికీ క్రాఫ్ లోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడే సుమలత, జిల్లా నాయకులు ఆత్రం శ్రావణ్, జిల్లా నాయకులు తలండి ముత్తయ్య, ఆత్రం చిన్నన్న, కొమరం లచ్చయ్య, కొమరం సమ్మయ్య, మడే సమ్మయ్య, కోర్తి సమ్మయ్య, కొడిపే రామక్క, ఆత్రం సంపత్, తలండి శ్రీను, మానేపల్లి బాపు మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణా దారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణ దారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్య రక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ తనిఖీ లో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండల కేంద్రంలోని వివిధ విత్తనాల దుకాణాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సురేఖ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా గొర్లపల్లి,వేమనపల్లి ఫెర్టిలైజర్ షాపులను సందర్శించి అక్కడ విత్తన నిలువలు,లైసెన్స్,స్టాక్ రిజిస్టర్ ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు జారీ చేయాలని దుకాణ యజమానులకు ఆదేశించారు. ఈ బిల్లు జారీ వల్ల రైతులకు సరైన నాణ్యత కలిగిన విత్తనాలు అందుతాయని అలాగే లావాదేవీలు పారదర్శకత నెలకొంటుందని ఆమె పేర్కొన్నారు. అంతేకాక విత్తనాల స్టాక్ స్థితిగతులను ధ్రువీకరించి అన్ని దుకాణాలలో నిబంధనలకు అనుగుణంగా స్టాక్ నిర్వాహణ జరుగుతుందని నిర్ధారించారు. లైసెన్సులు చెల్లుబాటు కావడం స్టాక్ రిజిస్టర్లలో రికార్డులు సక్రమంగా నమోదు చేయబడటం కూడా ఈ తనిఖీలో భాగంగా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ రంగంలో పారదర్శకత నాణ్యత నిర్వహణకు తమ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. తదనంతరం రైతు వేదిక నీల్వాయిలో రైతులతో మాట్లాడారు, ప్రత్తి పంటలో అంతర పంటగా కంది సాగు చేసుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని, అదే విధంగా ఫార్మర్స్ రిజిస్ట్రీ లో ప్రతిఒక్క రైతు తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వీరితో మండల వ్యవసాయ అధికారి వీరన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు రోక్సర్ సుల్తానా, హెప్సిభ రైతులు పాల్గొన్నారు.



# 18 మంది మావోయిస్టుల లొంగు'బాట'

**నేటి సాక్షి - తెలంగాణ బ్యూరో చీఫ్ ( రాధారపు నర్సయ్య ) :** ఛత్తీస్గఢ్ స్గడ్ సుకుమా జిల్లా ఎస్పి కిరణ్ చౌహాన్ ఎదుట 18 మంది మావోయిస్టులు మంగళవారం లొంగిపోయారు. సౌత్ బస్తర్ డివిజన్ పి ఎల్ జి ఏ నెంబర్ వన్ బెటాలియన్ తో సంబంధం ఉన్న నలుగురు హార్డ్ కోర్ మావోయిస్టులతో పాటు 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులందరికీ 39 లక్షల రివార్డు ప్రకటించారు. లొంగిపోవటానికి జరిగే ప్రక్రియలో జిల్లా రిజర్వు గార్డ్స్, సుక్మా రేంజ్ ఫీల్డ్ టీం, కుంట, సుకుమా, జగదల్పూర్, సిఆర్పిఎఫ్ 80,212,219, కోబ్రా203 బెటాలియన్ల నిఘా విభాగాలు ముఖ్యమైన పాత్ర పోషించాయని ఈ సందర్భంగా ఎస్పి తెలిపారు. మిగిలిన మావోయిస్టులు కూడా హింస మార్గం వీడి, లొంగిపోయి ప్రభుత్వ పునరావాస పథకాలను వినియోగించుకోవాలని కోరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తరచూ గాలింపు చర్యలు చేపట్టి, భద్రత దళాలు శిబిరాలను ఏర్పాటు చేయడంతో మావోయిస్టులు బలహీనపడి లొంగిపోతున్నారని దీని ఫలితమే ఈ లొంగుబాటు చర్య అని అన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల అరెస్ట్



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) మే27 :** నరసింహా పేట మండల పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం జరిగినదిసీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన తెలంగాణ మాజీ సర్పంచులు గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ ఇటీవల కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే వర్తించేలా రూ. 153 కోట్ల నిధులు విడుదల చేసి... మొత్తం అందరు సర్పంచులకు నిధులు విడుదల చేశామని ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపాటు తమకు రావాల్సిన నిధులు విడుదల చేసిన తర్వాతే ప్రకటనలు చేయాలని తెలంగాణ తాజా మాజీ సర్పంచుల ఈ కార్యక్రమం అజ్మీర హెూలీ నాయక్ మరియు పలువురు సర్పంచులు డిమాండ్ చేశారు